నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 1, జూలై 2023 16 పేజీలు

## కందూరు ఉత్సవంలో పాల్గొన్న మంత్రి



9లో...

వివరాలు 2లో..

# భగ్గుమంటున్న కూరగాయల ధరలు

- సామాన్యులకు అందుబాటులో లేని ధరలు
- తగ్గిన ఉత్పత్తి - తప్పని తిప్పలు
- ధరలను నియంత్రించాలంటున్న జనం



నడిగూడెం, ప్రభాతవార్త : నిత్యావసర వస్తువులు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల భారంగా పరిణమించి ఒక వైపు జనం నానా అవస్థలు పడుతుంటే మరో వైపు కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. ఒక్కసారిగా కూరగాయల ధరలు నింగినంటడంతో ప్రజలకు పాలుపోవడం లేదు. సామాన్యులకు ధరలు అందుబాటులో లేవు. ఉల్లిగడ్డలు పక్కన పెడితే మిగిలిన కూరగాయల ధరలు ఆకాశాన్నంటాయి. రోజు వారీ కూలీల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. కూరగాయలు కొనుగోలు చేసుకోలేక పచ్చళ్లతో సరిపెట్టుకోవాల్సి వస్తుంది. మూడు పూటలా కడుపు నిండా భోజనం చేసే పరిస్థితులు కనిపించడం లేదు. పొద్దస్తమానం కూలీ పనులకు వెళ్లే కూలీల ఇబ్బందులు వర్ణనాతీతం. ఒకేసారి రెండింతలు ధరలు పెరగడం ప్రజలను ఆందోళనకు గురి

## బోనాల పండుగ నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

మత సామరస్యానికి కాపాడడానికి అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

రాచకొండ కమీషనర్ డిఎస్ చౌహాన్ ఐపిఎస్



16లో...

## రేవంత్‌కు ఘన స్వాగతం పలికిన నాయకులు



నార్కట్‌పల్లి, ప్రభాతవార్త : ఈ నెల 2 న ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధి పాల్గొనే ఖమ్మం భారీ బహిరంగసభ ఏర్పాట్లను పరిశీలించడానికి ఖమ్మం వెలుతున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మార్గమధ్యంలో నార్కట్‌పల్లి వివేరా హోటల్ వద్ద సేదదీరగా జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్ నాయకులు పోకల దేవదాస్‌ల ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన ఘన స్వాగతం పలికారు.శాలువాలతో ఆయనను సన్మానించారు.పార్టీ బలోపేతానికి చేసే కృషిలో సహకరిస్తామని అన్నారు.కార్యక్రమంలో జంపాల వెంకన్న, చిట్యాల, నార్కట్‌పల్లి నాయకులు జంపాల వెంకన్న, పాశం శ్రీనివాస్ రెడ్డి,దార యాదయ్య, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, దోసపాటి కోటయ్య సల్లా సతీష్, వేముల నర్సింహ్మా, నవీన్, రవీందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ : జిల్లా ఎస్పి కె.అపూర్వరావ్



16లో...

## 9వ విడత హరితహారం లక్ష్యం సాధించేలా అధికార యంత్రాంగం కృషి చేయాలి: జిల్లా కలెక్టర్



16లో...

# భగ్గుమంటున్న కూరగాయల ధరలు

మొదటి పేజీ తరువాయి

చేస్తుంది. టమాట, మిర్చి, బీన్స్, చిక్కుడు, బీరకాయలు, కాకరకాయ, క్యాప్సి కం, బెండకాయ, వంకాయ, క్యారెట్, సొరకాయ, పొట్లకాయ, కాలీఫ్లవర్ తదితర కూరగాయల ధరలు పెరిగాయి. కిలో మిర్చి రూ. 120 నుండి 150 వరకు, బీన్స్ రూ. 120 నుండి 160, టమాట రూ. 100, చిక్కుడు కాయలు రూ. 70 నుండి 100 ధర పలుకుతుంది. మిగిలిన కూరగాయలు కూడా కిలో రూ. 50 నుండి 80 వరకు చేరింది. ఒక్క బంగాళాదుంప మాత్రం కిలో రూ. 30 నుండి 35 వరకు ధర పలుకుతుంది. అల్లం కిలో ధర రూ. 300 చేరింది. రాష్ట్ర వ్యాప్తంగా ధరలు రిటైల్ మార్కెట్‌లో విపరీతంగా పెరిగాయి. రైతుబజార్లలో కొంత మేరకు ధరలు తక్కువగా ఉన్నప్పటికీ రిటైల్ దుకాణాల్లో మాత్రం ధరలు అందుబాటులో లేవు. తప్పనిసరి పరిస్థితుల్లో కొనుగోలు చేసుకోక తప్పడం లేదు. కూరగాయల పంటలు ఆశించిన స్థాయిలో సాగు చేయకపోవడంతో ఉత్పత్తి తగ్గి డిమాండ్ పెరిగి ఈ క్రమంలో ధరలు కూడా పెరిగాయి. వాతావరణం అనుకూలించక నిర్దేశించిన ఎకరాల్లో కూరగాయలు సాగు చేయకపోవడంతో ఉత్పత్తి తగ్గింది. ఈ ఏడాది వేసవిలో అకాల వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్ల వానకు సాగు చేసిన కూరగాయల పంటలు తీవ్ర స్థాయిలో దెబ్బతిన్నాయి. ముఖ్య ంగా ఏప్రిల్, మే మాసాల్లో రెండు, మూడు పర్యాయాలు అకాల వర్షాలు, వడగండ్ల వానలు వచ్చిన సంగతి తెలిసిందే. వేలాది ఎకరాల్లో వరితో పాటు కూరగాయలు, పండ్ల తోటలకు నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. తెలంగాణకు సరిహద్దుగా ఉన్న రా ష్ట్రాల నుండి సైతం దిగుమతి చేసుకునే పరిస్థితులు అనుకూలంగా లేవు. ఉత్పత్తి తగ్గి వినియోగం పెరగడ ంతో ధరలు కూడా పెరగక తప్పడం లేదు. ఇదే పరిస్థితి కొనసాగితే కూరగాయలకు దూరం కాక తప్పదు. తక్కువ ధరకు వచ్చే ఆలుగడ్డ వంటి కూరగాయలతో సరిపెట్టుకోవాల్సి వస్తుంది. ఇదిలా ఉండగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నిర్వహించే ఏజెన్సీలకు కూరగాయల ధరల పెరుగుదల భారమైంది. తమకు ప్రభుత్వం చెల్లించే బిల్లులు పెరిగిన కూరగాయల ధరలను పోల్చుకుంటే మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహించలేమంటున్నారు. అప్పుల పాలు కాక తప్పదని వాపోతున్నారు. అదే విధంగా సంక్షేమ హాస్టళ్లలో కూడా టెండర్‌దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. కూరగాయల ధరలు పెరగడంతో నష్టం వస్తుందని టెండర్‌దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రతి ఏటా కూరగాయల పంటల సాగు తగ్గుతుంది. ఒక వైపు ప్రభుత్వం ప్రోత్స హిస్తున్నప్పటికీ వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పెట్టుబడులు పెరగడం, అధికంగా శ్రమ పడాల్సి రావడం తదితర కారణాలు మరో వైపు వెంటాడుతుండడంతో రైతులు ముందుకు రావడం లేదు. కూరగాయల సాగు పట్ల ఉత్సా హం చూపడం లేదు. ఆరుగాలం కష్టించి కూరగాయల పంటలు సాగు చేయగా తీరా పంట చేతికొచ్చే సమయానికి ఏదో ఒక ప్రతిబంధకం ఏర్పడడంతో రైతులను కోలుకోలేని దెబ్బ తీస్తుంది. దీంతో కూరగాయల ఉత్పత్తి తగ్గుతుంది. కొందరు రైతులు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రజల ఇబ ్బందుల దృష్ట్యా కూరగాయల ధరలను అదుపు చేయడంలో పాలకులు చర్యలు తీసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

## వారంలోనే రెట్టింపైన కూరగాయల ధరలు

– స్థానికంగా కూరగాయల కొరత

– మధ్యప్రదేశ్ నుండి మిర్చి, అనంతపురం నుండి టమాట దిగుమతి

– సామాన్య మధ్యతరగతి ప్రజలు విలవిల

**నేరేడుచర్లటౌన్ జూన్ 30 ప్రభాతవార్త :** ఒక వారం రోజుల్లోనే కూరగాయల ధరలు రెట్టింపు కావడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు విలవిలలాడిపోతున్నారు. స్థానికంగా కూరగాయల కొరత ఉండటంతో ఇతర రాష్ట్రాల నుండి రోజుల తరబడి రవాణా చేస్తూ వ్యాపారులు కూరగాయలను దిగుమతి చేసుకుంటున్నారు. మిర్చి మధ్యప్రదేశ్ నుండి మూడు రోజులపాటు రవాణా చేస్తూ తెప్పిస్తున్నామని, టమాట అనంతపురం జిల్లా కలిగిరి నుండి దిగుమతి చేసుకుంటున్నామని, కూరగాయలు తెప్పించుకోవడానికి రవాణా ఖర్చులు అధికమవుతునా న్నయని స్థానిక వా ్యపారులు ఆందోళన వ ్యక్తం చేస్తున్నారు. గతవారంకిలో టమాట రూ.60లు ఉండగా నేడు రూ.120లు, మిర్చి కిలో రూ.80 ఉండగా నేడు రూ.120లు, బెండకాయ, బీరకాయ, దోసకాయ, కాకరకాయ, గోకరకాయ గతవారం కిలో రూ.40లు ఉండగా నేడు రూ.80లు, వం కాయ, దొండకాయ గతవారం కిలో రూ.30లు ఉండగా నేడు రూ.60లకు విక్రయిస్తునా న్రరు. గత వారం కొనుగోలు చేసిన కూరగాయలు నేడు మార్కెట్‌లో సగం కూడా కొనలేకపోతున్నామని వినియోగదారులు ఒకవైపు వాపోతు ండగా పెరిగిన ధరలతో పెట్టుబడులు పెరిగి లాభం తగ్గుతుందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పరిసర ప్రాంతాల నుండి రైతులు పండించే కూరగాయలు లభించేవని, ప్రస్తుతం అవి లేకపోవడంతో ఇతరరాష్ట్రాల నుండి దిగుమతి చేసుకోవలసి రావడంతో ధరలు రెట్టింపైనట్లు వ్యాపారులు తెలిపారు. కూరగాయల ధరలు పెరగడంతో వినియోగదారులు సమృద్ధిగా కొనుగోలు చేయలేకపోవడంతో దుకాణాలలో రద్దీ కనిపించడంలేదు. ఆకుకూరల ధరలు మాత్రం పెరగకుండా గతంలోలాగా యదావిధిగా ఉన్నాయి.



## ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ఎంఈవో : రమావత్ రమేష్ నాయక్

**దేవరకొండ,30జూన్,ప్రభాతవార్త:**

ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నా తనిఖీలు నిర్వహించకుండా,వసూళ్లకు ఎంఈవో అలవాటు పడి విద్యావ్యవస్థ దిగజారే విదంగా ప్రవర్తిస్తున్నారని బహుజన సమాజ్‌వాది పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు రమావత్ రమేష్ నాయక్ మండిపడ్డారు. శుక్రవారం పట్టణంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ పుస్తకాలు ,ఫీజులు,ఇతర కారణాలతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం నిత్యం విద్యార్థులను, వారి తల్లిదండ్రులను వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పేదలనుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలను నిర్వహిస్తున్నారని,అయినప్పటికీ విద్యాశాఖ అధికారులకు చలనం లేదని మండిపడ్డారు. జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకుని , గుర్తింపు రద్దు చేయాలని కోరారు. సమావేశంలో కొండ లలిత,దయాకర్, ఇంజమూరి శేఖర్, శ్రీరామదాసు,తరుణ్‌చారి, జంతుక అనిల్, మాతంగి జాన్, అంకురి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## పులిజాల రఘు మృతి బాధాకరం ..ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**దేవరకొండ,30జూన్,ప్రభాతవార్త:**

దేవరకొండ పట్టణానికి చెందిన పులిజాల రఘు అకాల మృతి బాధాకరం అని దేవరకొండ శాసన సభ్యులు,నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం రఘు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి,వారిలో మనోధైర్యాన్ని నింపి,రఘు ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పున్న వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ నాయకులు,తదితరులు ఉన్నారు.



## జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో రాయితీ కల్పించండి



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త :** ప్రైవేట్ స్కూల్‌లో విద్యను అభ్యసిస్తున్న జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో 50 శాతం రాయితీ ఇచ్చేలా స్కూల్ యాజమాన్యాలకు ఆదేశాలు ఇవ్వాలని యాదాద్రి జిల్లా వర్కింగ్ జర్నలిస్టులు కోరారు. ఈ మేరకు యాదాద్రి జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట జర్నలిస్టులు రాయగిరి పాండు గౌడ్, పేరబోయిన నర్సింహ్మా, బబ్బూరి గిరి గౌడ్, మాటూరి ప్రభాకర్ గౌడ్, గోర్ల నవీన్, లింగాల సుధాకర్, జగిని తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

**బీబీనగర్, జూన్ 30 ప్రభాతవార్త**

కుటుంబ సమస్యలతో రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ముగ్దంపల్లి గ్రామ గేటు అండర్‌పాస్ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఎస్.సత్యనారాయణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భువనగిరి మండలం సింగన్నగూడెంకు చెందిన చింతకాయల నాగరాజు(24) కుటుంబ సమస్యలతో గురువారం రాత్రి తన పల్సర్ బైక్‌ను రైల్వే ట్రాక్ పక్కన పెట్టి గుర్తు తెలియని రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య ప్రవళిక, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నట్లు తెలిపారు. మృతేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు. కాగా మృతుడు గత రెండు పర్యాయాలుగా ఆత్మహత్యయత్నానికి పల్పడినట్లు తెలిపారు.

## యువత సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు బండారు ఆనంద్



**కట్టంగూర్, జూన్ 30 ప్రభాతవార్త :** రాజీవ్ గాంధీ క్విజ్ కాంపిటీషన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి జూలై ఒకటవ తేదీన వరకు అవకాశం ఉన్నదని, యూత్ డిక్లరేషన్ స్ఫూర్తితో తెలంగాణ యువశక్తి మేలుకునేందుకు ఈ కాంపిటేషన్ నిర్వహిస్తున్నామని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు బండారు ఆనంద్ పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం పార్టీ యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి బ్రోచర్‌ను విడుదల చేశారు.ఈసందర్భంగా బండారు ఆనంద్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కూడిన వెబ్ లింకును పొందడానికి 7661899899 నెంబర్ కు మిస్ కాల్ ఇవ్వాలని, రిఫరల్ కోడ్ 1580 ఇంటర్ చేయాలని, 60 నిమిషాలు 60 ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వాలన్నారు. విజేతలకు లాప్టాప్‌లు, స్మార్ట్ ఫోన్లు,ట్యాబ్లు మరియు మహిళ విజేతలకు ఎలక్ట్రికల్ స్కూటీ బహుమతులు అందజేయబడుతాయన్నారు.ఈకార్యక్రమంలో యువజన నాయకులు కాపుగంటి నరేష్, పొడిచెట్టి జున్ను, దగడు మధు, ముక్కామల మధు, తండు ప్రశాంత్, చెరుకు శ్రీను, పొడిచెట్టి శేఖర్, అలుగుబెల్లి వంశీరెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట వేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

*కోదాడ రూరల్, జూన్ 30 ప్రభాతవార్త*

దేశంలోనే ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు, వినూత్న కార్యక్రమాలతో గిరిజన జీవితాల్లో వెలుగులు నింపింది తెలంగాణ ప్రభుత్వ మని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే కా ్యంపు కార్యాలయంలో అనంతగిరి మండలానికి చెందిన గిరిజనులకు గిరిజన కార్పొరేషన్ ద్వారా మంజూరైన రూ. 47.65 లక్షల విలుగల చెక్కుల ను 40 మంది లబ్దిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులందరూ ప్రభధుత్వం అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకుని వ్యాప ారంలో రాణించాలన్నారు. గిరిజన కార్పోరేషన్ ద్వారా పెద్ద ఎత్తున లోన్లు అందజేస్తు న్నామన్నారు. ప్రభుత ్వం అందజేస్తున్న గిరిజన సంక్షేమ పథకాలు ఉపయోగించుకుని గిరిజనులు ఆర్థికంగా బలపడాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పని



చేస్తుందని ఆయన తెలిపారు. దశాబ్దాలుగా అణచివేతకు, వెనుకబాటుకు గురైన గిరిజనులు నేడు ఆత్మగౌరవంతో జీవించేలా చేసిన నాయకుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. గిరిజనుల సంక్షేమంతో పాటు అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. తండాలను గ్రామ పంచాయితీ లుగా గుర్తించి గిరిజనులకు రాజ్యాధికారంలో కీలక భాగస్వామ్యం చేసిన ఘనత సీఎం కెసిఆర్‌కే దక్కు తుందన్నారు. రాష్ట్ర ప్రభుత ్వం అందిస్తున్న ప్రోత్సాహంతో గిరి జనులు అన్ని రంగాల్లో ఎద గాలని, గిరిజను లంతా ఐకమత్యంతో మెలిగి పార్టీ లకతీతంగా కృషి, పట్టుదలతో పరస్పర సమన్వయంతో పనిచేసి కోదాడ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జొన్నలగడ్డ శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి యాకోబు, గుగులోతు శ్రీనివాస నాయక్, సర్పంచ్‌లు వెంకటేశ్వర్లు, శ్రీను, బాబు, నాయకులు బానోతు ప్రసాద్, శంకర్, రవి, లబ్దిదారులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 46ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి

**: పిల్లుట్ల**

*కోదాడ రూరల్, జూన్ 30 ప్రభాతవార్త*

నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రధానమైన నిరుద్యోగ సమస్యను గత తొమ్మిది సంవత్సరాలుగా పట్టించు కోకుండా ఎన్నికల సంవత్సరంలో భాగంగా నామమాత్రపు నోటిఫికేషన్లు ఇచ్చి నిరుద్యోగ యువతను మోసగిస్తూ కాలం వెల్లదీస్తుందని కోదాడ నియోజకవర్గ బిఎస్పీ ఇంచార్జి పిల్లుట్ల శ్రీనివాస్ విమర్శించారు. శుక్రవారం పిలు ్లట్ల శ్రీనివాస్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి నియామకాన్ని పక్కదారి పట్టించేందుకు జీవో నెంబర్ 46ను తెర మీదకు తీసుకువచ్చి మరోసారి తెలంగాణ నిరుద్యోగ యువతను రోడ్డుపాలు చేస్తుందని ఆయన తెలిపారు. దీంతో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమీషనరేట్‌ల పరిధిలోని మూడు జిల్లాల వారికి 53 శాతం, మిగిలిన 12



జిల్లాలకు 47 శాతం ఇవ్వడం వలన ఖమ్మం, ములుగు, ఆదిలాబాద్, సూర్యాపేట, ఇంకా కొన్ని జిల్లాల్లో 130 మార్కులు వచ్చినా జాబ్ వచ్చే పరిస్థితి కనబడడం లేదన్నారు. హైద్రాబాద్‌లో 80 మార్కులకే జాబ్ వచ్చే పరిస్థితి ఉందన్నారు. 90 వేల మంది ధరఖాస్తు చేసుకోగా ప్రిలిమ్స్, మెయిన్స్ దాటుకుని ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఉద్యోగం వస్తదనే ఆశతో ఉండగా ఈ ప్రభుత్వం వారి ఆశలపై నీళ్లు చల్లిందన్నారు. ప్రధానంగా ఎక్కువగా ధరఖాస్తు చేసుకున్న సూర్యాపేట జిల్లాకు 142 పోస్టులు రాగా రిజర్వేషన్ పద్ధతిలో కేటాయిస్తూ జిల్లా వ్యాప్తతంగా 6 వేల మంది అభ్యర్థులలో బిసిలకు 70 పోస్టులు రాగా ఎస్సీలకు 20, ఈడబ్ల్యుఎస్‌కి కూడా 14 పోస్టులు భర్తీ చేసేలా తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇలాంటి ప్రతి అంశంలోనూ నిరు ద్యోగులను ముప్పుతిప్పలు పెడుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో నిరుద్యోగ యువత ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. బహుజన రాజ్యంలో ప్రతి ఒక్కరికీ ఉపాధి కలిగేలా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఖచ్చితమైన ప్రణాళిక ఏర్పాటు చేసి ప్రజల ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో మునగాల మండల అధ్యక్షుడు అనంతు శ్రీనివాస్‌గౌడ్, శెట్టి వెంకటేష్‌గౌడ్, టిఎస్‌పిఎస్‌సి ధరఖాస్తుదారులు ఉన్నారు.

# కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

*మునగాల, జూన్ 30 ప్రభాతవార్త*



ఇళ్ల స్థలాలు, పట్టా హక్కులు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, గృహలక్ష్మి పథకం అమలు చేయాలని కోరుతూ జూలై 3న ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే కలెక్టరేట్ ముట్టడికి వేలాదిగా తరలిరావాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్రి శ్రీరాములు అన్నారు. మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో నిర్వహించిన ప్రజా సంఘాల పోరాట వేదిక జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించా లన్నారు. గృహలక్ష్మి పథకంలో రాజకీయ జోక్యానికి తావు లేకుండా అర్హు లందరికీ వర్తించేలా చూడాలన్నారు. ప్రభుత్వ హామీలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, చందా చంద్రయ్య, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, బచ్చలకూర స్వరాజ్యం, జ్యోతి, అనంతు గురవయ్య, వ్యకాస నాయకులు లింగయ్య పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

*అనంతగిరి, జూన్ 30 ప్రభాతవార్త*

రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బూత్ స్థాయిలో పార్టీలో బలోపేతానికి ప్రణాళిక ఏర్పాటు చేయడం జరిగిందని అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల సతీష్ నివాసంలో బిజెపి మండల అధ్యక్షుడు యేలేటి వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగిన మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బూత్ కమిటీల పునర్వ్యవస్థీకరణ, మండల కమిటీల నిర్మాణం, వివిధ మోర్చాల కమిటీ పూర్తిగా వించాలన్నారు. సదరు విషయాలపై అల్పకాలిక విస్తారక్ గారపాటి పూర్ణ కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్లపల్లి రామారావు, రంగాచారి, పోతునూక లింగయ్య, సాయికృష్ణ, పగిడి రామారావు, రామస్వామి, ధరావత్ బాలాజి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ సర్పంచ్ వాడపల్లి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం ఆర్చి ప్రారంభం

*కోదాడ రూరల్, జూన్ 30 ప్రభాతవార్త*



ఐఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ వాడపల్లి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం వర్తక సంఘం బజారు వాడపల్లి వీధిలో ఏర్పాటు చేసిన వాడపల్లి వెంకటేశ్వర్లు ఆర్చిని వారి కుటుంబ సభ్యులు వాడపల్లి రంగమ్మ, స్టాలిన్‌లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాడపల్లి స్టాలిన్ మాట్లాడుతూ మా నాన్న పేరు మీద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్ల కోటేశ్వరరావు సోదరులు, పైడిమర్రి వెంకటనారాయణ, ఎస్‌కె నయిూం, ఒరుగంటి పాండు, గట్ల గౌతమ్, కుక్కడపు బాబు, ముత్యాలు, చల్లా వెంకటేశ్వర్లు, గునుగుంట్ల సాయి, దొంగరి శ్రీను, మునగాల వెంకటేశ్వర్లు, వాడపల్లి యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 22వ వార్డులో డ్రైనేజి నిర్మాణం చేపట్టాలి

*కోదాడ టౌన్, జూన్ 30 ప్రభాతవార్త*

స్థానిక 22వ వార్డులో వార్డు కౌన్సిలర్ కోట మధు ఇంటి వెనుక బజారులో మురుగు కాలువలు లేనందున ఇండ్లలోని మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తుండడంతో అక్కడ నివాస ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని వార్డు కౌన్సిలర్ కోట మధు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మురుగు నీటిలో దోమలు, ఈగలు చేరి సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వెంటనే స్పందించి డ్రైనేజి నిర్మాణం చేపట్టాలని కమీషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో శర్మ, శ్రీనివాసరావు, లింగయ్య, నర్సింహరావు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ధరఖాస్తులు

*ప్రభాతవార్త, సూర్యాపేట*

జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు 2023ల ఎంపికకు గాను ఉపాధ్యాయులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులను జూలై 15లోపు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె. అశోక్ తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సమాచారం అందజేసినట్లు తెలిపారు. జిల్లాలోని అర్హత గల ఉపాధ్యాయులంతా ధృవీకరణ పత్రాలతో నేషనల్ అవార్డ్సు టు టీచర్ ఎడ్యుకేషన్. గవర్నమెంట్. ఇన్ పోర్టల్ నందు వ్యక్తిగతంగా అప్‌లోడ్ చేసుకోవాలని డీఈవో కోరారు.

# మెరిట్ జాబితాల విడుదల

*ప్రభాతవార్త, సూర్యాపేట*

పాఠశాల విద్యాశాఖలో సమగ్ర శిక్ష అభియాన్(ఎస్ఎస్ఎ) కింద 704 మంది ఉద్యోగులను కాంట్రాక్టు విధానంలో నియమించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కె. అశోక్ తెలిపారు. సూర్యాపేట జిల్లా నుండి ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్, 12 ఐఈఆర్‌పి పోస్టుల భర్తీకి రాష్ట్రం నుండి అనుమతి వచ్చిందని ఇందుకు సంబంధించిన మెరిట్ లిస్టును డీఈవో కార్యాలయ నోటీస్ బోర్డులో, సూర్యాపేట డీఈవో బ్లాగ్‌స్పాట్‌లో పొందుపర్చినట్లు తెలిపారు. ఈ మెరిట్ లిస్టు ఎమ్మార్సీ కేంద్రాల్లో కూడా ప్రదర్శించినట్లు డీఈవో అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# స్పోర్ట్స్ స్కూల్ ఎంపికకు పోటీలు

*నడిగూడెం, జూన్ 30 ప్రభాతవార్త*

జూలై 5న కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో నియోజకవర్గంలోని నడిగూడెం, మునగాల, అనంతగిరి, చిలుకూరు, కోదాడ మండలాల్లోని ఆసక్తి కలిగిన బాల బాలికలకు తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంఈవో సలీం షరీఫ్ తెలిపారు. 4వ తరగతిలో ఎంపిక చేయడానికి సెప్టెంబర్ 1, 2013 నుండి 31, 31 ఆగస్టు 2014 మధ్యలో జని ్మంచి ఉండాలన్నారు. మూడవ తరగతిలో ఉతీ ్తర్ణులైఐన వారు అర్హులన్నారు. 5వ తరగతిలో ఎంపిక కావడానికి 1,సెప్టెంబర్ 2012 నుండి 31 ఆగస్టు 2013 మధ్యలో జన్మించి 4వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఎంపిక సమయంలో ఆధార్ కార్డు జీరాక్స్, స్టడీ సర్టిఫికెట్ తప్పనిసరి అని తెలిపారు. పూర్తి వివరాలకు 99518 45824ను సంప్రదించాలన్నారు. స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్‌కు ఐదు మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు జూలై 3న కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగే సన్నాహక సమావేశానికి హాజరు కావాలని కోరారు.

## లావాదేవీల నిలుపుదల సరికాదు

నడిగూడెం, జూన్ 30 (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవడంతో బ్యాంకులు రైతుల బ్యాంకు లావా దేవీలను నిలుపుదల చేయడం సరికాదని రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ అన్నారు. శుక్రవారం స్థానికంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు రైతుల రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాలు అయినా అమలు చేయలేదన్నారు. రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అయినప్పటికీ ప్రయోజనం లేకుండా పోతుం దన్నారు. రుణమాఫీ అయితేనే బ్యాంకు లావాదేవీలు కొనసాగి స్తామని నిలిపివేసి రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభమైన నేపథ్యంలో విత్తనాలు, ఎరువులు, రైతులు కొనుగోలు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీకి డబ్బులు తీసుకోవాల్సి వస్తుం దన్నారు. ఏళ్ల తరబడి పెండి ంగ్‌లో ఉన్న రైతుల రుణమాఫీని వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు.

## ప్రభుత్వ పథకాలపై అవగాహన

నడిగూడెం, జూన్ 30 (ప్రభాతవార్త)



మండలంలోని రత్నవరం గ్రామపంచాయితీ కార్యాలయంలో శుక్రవారం ప్రధాన మంత్రి దిశ కార్యక్రమంలో భాగంగా లేబర్ కార్డు కలిగిన వారికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 44 సంవత్సరాల్లోపు వయస్సు కలిగిన వారికి శిక్షణతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. పీఎం దిశ కార్యక్రమ ఉద్దేశ్యాన్ని తెలియజేశారు. సిఎస్‌సి సెంటర్ ద్వారా వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని వివ రించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల పద్మ ప్రభాకరరెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, మేకల నాగరాజు, అరుణ, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

### మరో 9 మందికి గాయాలు





మునగాల, జూన్ 30 (ప్రభాతవార్త)

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందగా మరో 9 మంది గాయపడిన సంఘటన మండల పరిధిలోని ఆకుపాముల గ్రామ శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని తాడ్వాయి గ్రామానికి చెందిన ముంజల రామకృష్ణ భార్య, పిల్లలతో కలిసి స్వంత ఆటోలో కోదాడకు వెళ్తున్న క్రమంలో ఆకుపాముల వద్ద ఆటోను వెనుక నుండి కారు ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఆటో డ్రైవర్ భార్య ముంజల ఉమారాణి, రామకృష్ణ, కూతూరు నిహారిక, ప్రయాణీకులు చల్లా సత్యనారాయణ, రాఘవపూడి దివ్య, కుంభం కోటేశ్వరి, నర్రా నీలమ్మ, నర్రా ప్రమీల, పిడమర్తి పద్మ, పిడమర్తి నాగమణిలు తీవ్ర గాయాలపాలయ్యారు. వీరిని చికిత్స నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతురాలి తండ్రి మరికంటి నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లోకేష్ యాదవ్ తెలిపారు.

# రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

మునగాల, జూన్ 30 (ప్రభాతవార్త)

అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలను మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్ జవహర్‌కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ అధ్యక్షుడు మేకల కనకారావు పాల్గొని మాటాడుతూ ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభమైందని, ప్రభుత్వం రైతాంగానికి విత్తనాలు, ఎరువులు, రుణాలు అందుబాటులో ఉంచాలని, నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయలలోపు రుణాలను వాటికి అయినటువంటి వడ్డీని కూడా ప్రభుత్వం వెంటనే మాఫీ చేయాలని, తిరిగి రైతాంగానికి కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. సన్న, చిన్న కారు రైతాంగానికి వ్యవసాయ పరికరాలు సబ్సిడీపై అందించాలని, ఎడమ కాలువపై ఉన్న లిఫ్టులను ప్రభుత్వమే నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వం పంటల ధరలపై కే ంద్రానికి సిఫార్సు చేసిన ప్రకారం మద్దతు ధరలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతాంగ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోటు లక్ష్మయ్య, ఉదయగిరి, రవి, అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ నాయకులు ధరావత్ సైదా, తమ్మిశెట్టి వెంకన్న, మల్లారెడ్డి, మద్దె ల వెంకన్న, అనంత రామయ్య, మద్దెల ప్రతాప్, లచ్చినర్సు, పొన్నం బ్రహ్మం, గడ్డం సైదులు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.




## కిషోర బాలికల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం

ప్రభాతవార్త, సూర్యాపేట




యూత్ ఫర్ సేవ, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం కిశోర బాలికలకు ఆరోగ్యం, రుతుక్రమం, పరిశు భ్రత అంశాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు హైజీన్ కిట్‌లను అందజేసినట్లు టిపియుఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్వతం సంధ్యారాణి, యామా రమేష్‌లు తెలిపారు. కిశోర బాలికలకు గైనిక్ అంశాలపై అవగాహన కొరకు ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ బెల్లంకొండ ప్రియాంక ప్రేమ్ మాటా ్లడుతూ కిశోర బాలికలు తమ రుతుక్రమ సమస్యలను, సందేహాలను నిర్భ యంగా సంకోచించకుండా ఇంట్లో తల్లులతో, పాఠశాలలో ఉపాధ్యాయినిలతో చర్చించి సందేహాలు నివృతి చేసుకోవాలన్నారు. రుతుక్రమ పరిశుభ్రతను పాటించాలని, పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు మానసికంగా ప్రశాం తంగా ఉ ండాలని, ఈ వయస్సులో ఐరన్‌తో కూడిన ఆహార పదార్థాలను అధికంగా వినియోగించాలని విద్యార్థినిలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగరాణి, ఉపాధ్యాయులు దీపాదేవి, పద్మశ్రీ, ఇందిర, సత్యవతి, జ్యోతి, ఝాన్సీరాణి, ప్రమీల, ఇందిరమ్మ, తబిత, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముట్టడికి తరలి రండి

నడిగూడెం, జూన్ 30 (ప్రభాతవార్త)



ఇళ్ల స్థలాలు, పట్టా హక్కులు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, గృహలక్ష్మి పథకం అమలు చేయాలని కోరుతూ జూలై 3న ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వ ర్యంలో నిర్వహించే కలెక్టరేట్ ముట్టడికి వేలాదిగా తరలిరావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు అన్నారు. మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో శుక్రవారం ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించా లన్నారు. గృహలక్ష్మి పథకంలో రాజకీయ జోక్యానికి తావు లేకుండా అర్హులందరికీ వర్తించేలా చూడాలన్నారు. ప్రభుత్వ హామీలు అమ లుకు నోచుకోవడం లేదన్నారు. కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సోమ పంగు జానయ్య, రామకృష్ణారెడ్డి, సురేష్, మేరీ, చిట్టెమ్మ, సుజాత, ప్రమీల, వెంకటమ్మ, రాణి, సాయమ్మ, ఆనందరావు పాల్గొన్నారు.

## జూలై 5న తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు

కోదాడ టౌన్, జూన్ 30 (ప్రభాతవార్త)

జూలై 5వ తేదీన స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు డివిజనల్ విద్యాశాఖ అధికారి ఎండి సలీం షరీఫ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని అనంతగిరి, నడిగూడెం, మునగాల, చిలుకూరు, కోదాడ మండలాల్లోని ఆసక్తి కలిగిన విద్యార్థిని విద్యార్థులు ఈ ఎంపికలకు హాజరు కావాలని కోరారు. నాలుగవ తరగతిలో ఎంపిక చేయడానికి 01.09.2013 నుండి 31.08.2014 మధ్యలో జన్మించి ఉండాలని, మూడవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, 5వ తరగతిలో ఎంపిక కావడానికి 01.09.2012 నుండి 31.08.2013 మధ్యలో జన్మించి ఉండాలని, 4వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. ఎంపిక సమయంలో ఆధార్ కార్డు జిరాక్స్, స్టడీ సర్టిఫికెట్ తప్పనిసరి అని తెలిపారు. పూర్తి వివరాలకు పిఇటి జి. కొండల్‌రావు ఫోన్ నెంబర్ 99518 45824ను సంప్రదించాలన్నారు. స్పోర్ట్ ్స స్కూల్ సెలక్షన్ నిర్వహణ కొరకు మండలాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల, ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేయుచున్న వా ్యయామ ఉపా ధ్యాయులు జూలై 3న ఉదయం 10 గంటలకు కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగే సన్నాహక సమావేశానికి హాజరు కావాలని కోరారు.

## ఇందిరా వృద్ధాశ్రమం సేవలు అభినందనీయం

మునగాల, జూన్ 30 (ప్రభాతవార్త)

వనపర్తి సేవా దళం ట్రస్టు సభ్యులు కొక్కు వినయ్‌వర్మ తండ్రి కొక్కు వెంకటేశ్వర్లు తృతీయ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని ముకు ందాపురం గ్రామ శివారులో గల ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో వయోజనులకు దుస్తులు, బియ్యం దానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ట్రస్టు చైర్మన్ వనపర్తి లక్ష్మీనారాయణ ఆశ్రమ నిర్వాహకులు, దాతలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇ ందిరా వృద్ధాశ్రమం సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, దాతలు కొక్కు వినయ్‌వర్మ కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కొక్కు లక్ష్మీనారాయణ, బిసి సంఘం నేత కాసాని శివ, ఆశ్రమంలోని వయోజనులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

చిట్యాల, జూన్ 30 ప్రభాతవార్త



సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలలో భాగంగా చిట్యాల సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రేమ తరువు కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి సిహెచ్. నర్సింహరావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోలి స్లీవమ్మ, ఉపాధ్యాయులు బాదం భిక్షపతి, విజయలక్ష్మి, వనజ, ప్రత్యేక ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, ఆవుల గీత, సిఆర్పి జయకాంత్, ప్రవళిక, వరలక్ష్మి, సరిత, ఎస్ఎంసి చైర్మన్ గోలి భాస ్కర్, సత్యసాయి సేవా సంస్థ సభ్యులు జ్యోతి, ఝాన్సీ, రజిని, జయస్పందన, నాగలక్ష్మి, సువర్ణ, అంజయ్యలు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డికి స్వాగతం పలికిన నాయకులు

చిట్యాల, జూన్ 30 ప్రభాతవార్త



టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జూలై 2వ తేదీన ఖమ్మంలో రాహుల్‌గాంధీ పాల్గొనే సభ ఏర్పాట్లను పరిశీలించడానికి వెళ్తూ మార్గ మధ్యంలోని చిట్యాల దగ్గర ఉన్న వివేరా హోటల్‌లో ఆగారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆయనకు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ శాలువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జంపాల వెంకన్న, పోకల సామేల్, జిట్టా స్వామి, పాల నవీన్, రవీందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొన్న కారు...

### ఇద్దరికి తీవ్ర గాయాలు

మర్రిగూడ, జూన్ 30 ప్రభాతవార్త





అతివేగంగా దూసుకువచ్చిన కారు ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని ఖుదాభక్షుపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. హైద్రాబాద్ వైపు వెళ్తున్న కారు ఖుదాభక్షుపల్లికి వస్తున్న బైక్‌ను ఎదురుగా ఢీకొనడంతో బైక్‌పై ఉన్న అదే గ్రామానికి చెందిన సిరపంగి కృష్ణయ్య, సిరపంగి శ్రవణ్‌కుమార్‌లు బైక్‌పై నుండి కిందపడడంతో తీవ్రంగా గాయపడ్డారు. బైక్‌ను ఢీకొన్న కారులో ఉన్న ఐదుగురు సంఘటనా స్థలం నుండి పరారయ్యారు. దీంతో స్థానికులు కారును వెంబడించి సుమారు 15 కిలోమీటర్ల దూరంలో కారును పట్టుకున్నారు. కాగా కారులో ఉన్న వారంతా కారును వదిలేసి పరారయ్యారు. క్షతగాత్రులను స్థానికులు వైద్య చికిత్స కోసం మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం క్షతగాత్రులను మెరుగైన చికిత్స కోసం మాల్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కారును స్థానికులు పోలీసులకు అప్పగించి ఫిర్యాధు చేశారు. నిందితులను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## రెసిడెన్షియల్ జోన్‌కు మార్చాలని వినతి

చిట్యాల, జూన్ 30 ప్రభాతవార్త



మున్సిపాలిటీలోని 10వ వార్డులో 635 సర్వే నెంబర్ భూమిలో ఏర్పాటు చేసే వెంచర్ ప్లాట్లను రెసిడెన్షియల్ జోన్‌లోకి మార్చాలని కోరుతూ మున్సిపల్ కమీషనర్ రామ్‌దుర్గారెడ్డికి స్థానిక బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు. పాత మాస్టర్ ప్లాన్‌లో కమర్షియల్ జోన్ చేర్చడం వలన ఇండ్లు కట్టుకోవడానికి అనుమతులు రాక పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే కమర్షియల్ జోన్ నుండి రెసిడెన్షియల్ జోన్‌కు మార్చాలని వినతిపత్రం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చికిలంమెట్ల అశోక్, పల్లె వెంకన్నగౌడ్, గంజి గోవర్ధన్, జయారపు రామకృష్ణ, పురం ప్రశాంత్, కాచం కృష్ణయ్య, గండమల్ల రాములు, వెంకన్నగౌడ్, గుంటూరు జానాచారి, గుడిమెట్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే నోముల భగత్

నిడమనూరు, జూన్ 30 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని రామ్‌నగర్ కాలనీలో రూ. 10 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల సమగ్రాభివృద్ధి జరుగు తుందని, గ్రామాల అభివృద్ధికిక ముఖ్యమంత్రి కెసిఆర్ నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొల్లం జయమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు చేకూరి హనుమంతరావు, మండల పార్టీ అధ్యక్షుడు తాటి సత్యపాల్, ప్రధాన కార్యదర్శి నల్లబోతు వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు మాచర్ల దాసు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మెరుగు రామలింగయ్య, మాజీ ఎంపిటిసి ఉన్నం చిన్నవీరయ్య, బొల్లం సైదులు, ముప్పారం ఎంపిటిసి భాస్కర్, నారాయణ, దరిబు లింగప్ప, మేరెడ్డి వెంకటరమణ, మహిళా అధ్యక్షురాలు కళావతి, మార్కెట్ డైరెక్టర్లు గోగుల వెంకన్న, లక్కుమళ్ల మధుబాబు, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆదిమల్ల భాస్కర్, నాయకులు తిరుపతయ్య ఆనంద్, సింగం రామలింగయ్య, శంకర్, జంపాల జానీ. ముడి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌కు ఘన స్వాగతం

చిట్యాల, జూన్ 30 ప్రభాతవార్త



రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు చిట్యాల మున్సి పాలిటీలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. మహబూబా బాద్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని తిరుగుతు ప్రయాణంలో చిట్యాల వద్ద కెటిఆర్‌కు స్వాగతం పలికారు. ఈ సందర ్భంగా శాలువాలు, పూల మాలలతో మంత్రిని సన్మా నించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, పందిరి గీత రమేష్, జిట్ట పద్మ బొందయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యలతో పాటు చిట్యాల, నార్కెట్‌పల్లి, రామన్నపేట మండలాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. డిఎస్పీ శివరాంరెడ్డి, ఎస్ఐ రవి, సైదాబాబుల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

## పిఎసిఎస్ అధికారుల నిర్లక్ష్యంతో రోడ్డెక్కిన రైతన్నలు

మర్రిగూడ, జూన్ 30 ప్రభాతవార్త



మర్రిగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు ఆగమాఘం అయ్యారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలైన యరుగండ్లపల్లి, మర్రిగూడ సంబంధిత 693 మంది రైతుల నుండి 31,400 క్వింటాళ్ల వరి ధాన్యం నుండి సుమారు 1958.8 క్వింటాళ్లకు తరుగు తీసి రైతులను మోసగించారని మర్రిగూడ చౌరస్తాలో శుక్రవారం రైతులు రాస్తారోకో చేసి రోడ్డుపై బైటాయించారు. అనంతరం పిఎసిఎస్ కార్యాలయంలోని ఫర్నిచర్‌ను ధ్వంస ం చేశారు. మొత్తం రూ.6.07 కోట్లు విలువ నగదు నుండి అధిక మొత్తంలో రైతులకు చెల్లించే డబ్బుల్లో కోత విధించడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాధు చేశారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ సీజ్

కనగల్, జూన్ 30 ప్రభాతవార్త



అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను విశ్వసనీయ సమాచారం మేరకు సీజ్ చేసినట్లు ఎస్ఐ ఎన్. అంతిరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బుడమర్లపల్లి గ్రామానికి చెందిన కందుల నరేష్ మండలంలోని బోయినపల్లి వాగు నుండి అక్రమంగా తన ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తుండగా కనగల్ గ్రామ శివారులోని వే బ్రిడ్జి వద్ద పట్టుకుని ఇసుక ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బధిరుల పాఠశాలకు రావులపల్లి కుటుంబ సభ్యుల చేయూత

నేరేడుచర్లటౌన్ జూన్ 30 ప్రభాతవార్త




నేరేడుచర్ల లయన్ ్సక్లబ్ ఆధ్వర్యంలో అనంతపురంలోని బధిరుల పాఠశాల విద్యా ర్థులకు రూ.50వేల విలువైన పోషక విలువలు కలిగిన ఆహార సరుకులను ప్రముఖ పారిశ్రామికవేత్త రావులపల్లి ప్రసాద్ కుమారుడు మోహన్‌కుమార్ దీపిక దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్‌పర ్సన్ బట్టు మధు మాట్లాడుతూ బదిరుల పాఠశాల విద్యా ర్థినీ విద్యార్థులు తమ వైకల్యాన్ని గురించి బాధపడకుండా ఉపాధ్యా యులు బోధిస్తున్న విజ్ఞానాన్ని పెంపొందించుకొని సమాజంలో సాధారణ విద్యార్థుల్లాగా ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు. ఈ విద్యా ర్థుల విద్యా భివృద్ధికి మోహన్‌కుమార్ దీపిక దంపతుల చేయూతఅభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కె.సీతారామారావు, లయన్ ్సక్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార ్యదర్శి జిలకర రామస్వామి, కోశాధికారి లింగనబోయిన రామకృష్ణ, మాజీ అధ్య క్షుడు కందిబండ శ్రీనివాసరావు, సభ్యుడు చిత్రం విశ్వనాథ్, ఉపాధ్యాయుడు కె.నర్సింహారావు, జి.సుగుణ తులసీ రాం, ఎం.నందా, సిహెచ్.స్వప్న, ఎంపి.సునిత తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

*మఠంపల్లి జూన్ 30 ప్రభాతవార్త*

మండలంలోని వివిధ గ్రామాలలో అనారోగ్యంతో చికిత్స పొందిన పలువురు సిఎం సహాయనిధికి ఆర్థిక సహాయంకోసం దరఖాస్తు చేసుకోగా వారికి మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య ఆయా గ్రామాలలోని బాధితుల ఇండ్ల వద్దకు వెళ్లి చెక్కులు పంపిణీ చేశారు. మండలంలోని చౌటపల్లి, బక్కమంతుల గూడెం, పెదవీడు గ్రామాలకుచెందిన ఇమ్మడి సాయమ్మ, కె.నర్సమ్మ, వెంకటేశ్వర్లు, కనకయ్య, గోలి శంభయ్య, బి.సైదిరెడ్డి, సుబ్బయ్య లకు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సిఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ అధికారం లోకి వచ్చిన తర్వాత బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం సిఎం కెసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని, రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి అఖండ మెజార్టీ ఇవ్వాలని ఆయన కోరారు. ఈ



కార్యక్రమంలో సర్పంచ్‌లు గుండెపంగు కృష్ణవేణి నరేష్, బీబీ కుతుబ్, బూషిపల్లి వెంకటరెడ్డి, ఎంపిటిసిలు చింతారెడ్డి నాగిరెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, భాస ్కర్‌రెడ్డి, మల్లు ఆదిలక్ష్మి, బ్రహ్మం, శివారెడ్డి, కృష్ణ, శ్రీనివాసరెడ్డి, కొండలు, వీరబాబు, నాగరాజు, రామయ్య, మామిడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పేదవారి సొంత ఇంటి కలను సాకారం చేయడానికి సహకరించాలి

*నార్కట్‌పల్లి, జూన్ 30 ప్రభాతవార్త*



పేదవారి సొంతింటి కలను సాకారం చేయడానికి అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబల్ బెడ్‌రూ ం ఇండ్లు, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ మేరకు స్థానిక తహశిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు. రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చెరుకు పెద్దులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన పేదవారందరికీ, ఇండ్లు, ఇండ్ల స్థలాలను, డబల్ బెడ్ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు పేదలకు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ భూములను గుర్తించి ఇండ్లు లేని వారికి పంపిణీ చేయాలని , బ్రాహ్మణ వెల్లెంల, ఔరవాణి గ్రామాలలో పూర్లయినా ఇప్పటి వరకు పంపిణీ చేయకపోవడం లేదని, యల్లారెడ్డి గూడెం గ్రామం లో 281 సర్వే నెం.లో ఉన్న ప్రభుత్వ భూమిని గతంలో టిడిపి ప్రభుత్వం ఇల్లు లేని వారికి గుర్తించి ఇవ్వాలని కేటాయించినా దానికి నిలిఎ వేశారని ఆరో పించారు. ఇప్పటికైనా వాటిని పునరుద్ధరించి భూమిని లేని వారికి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయ్యన్న, గీత కార్మిక సంఘం మండల కార్యదర్శి కొప్పు శ్రవణ్, కెవిపిఎస్ జిల్లా కమిటి సభ్యులు దండు రవి, ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి దండు నాగరాజు, ఐద్వా జిల్లా నాయకురాలు జాల యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి సహకరించండి

*నార్కట్‌పల్లి, జూన్ 30 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి మండల అభివృద్ధికి సహకరించి పెండింగ్‌లో ఉన్నపనులు పూర్తయ్యేలా చూడా లని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ మరియు విద్యుత్ శాఖా మంత్రి గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డిలను నార్కట్‌పల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన వారిని మర్యాద పూర్వకంగా కలుసుకుని ఇప్పటివరకు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కోరారు.

## రోహిత్ చౌదరికి ఘన స్వాగతం పలికిన పార్టీ నాయకులు

*నార్కట్‌పల్లి, జూన్ 30 ప్రభాతవార్త*



ఏఐసిసి జనరల్ సెక్రటరీ తెలంగాణ ఇంచార్జ్ రాహుల్ చౌదరీకి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం నార్కట్‌పల్లి వివేరా హోటల్ వద్ద స్థానిక నాయకులతో కలిసి ఆయనకు శాలువాలు మరియు పుష్పగుచ్ఛాలతో స్వాగతించి ఘన స్వాగతం పలికారు ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు, నార్కట్‌పల్లి ఎంపిటిసి-3 పాశం శ్రీనివాస్ రెడ్డి. స్వాగతం పలికిన వారిలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, దార యాదయ్య, సల్ల సతీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## ఉచిత ఇంటి స్థలాలకు దరఖాస్తులు ఇవ్వాలి

*మేళ్ళచెరువు జూన్ 30 ప్రభాతవార్త*

మండలంలోని కందిబండ, హేమ్లతండా గ్రామపంచాయితీలలో శుక్రవారం జరిగిన సమావేశాలలో మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ గార్లపాటి వాసు దేవరావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఉచితంగా ఇంటిస్థలాలను పొందే ందుకు జూలై 4వతేది వరకు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయాలలో నిరుపేదలు దరఖాస్తులు ఇవ్వాలని కోరా రు. కందిబండ గ్రామంలో 100 నిరుపేద కుటుంబాలకు ఉచితంగా ఇంటిస్థలాలు ఇచ్చే అవకాశం ఉందని, హేమ్ల తండా గ్రామంలో 166 కుటుంబాలకు ఉచితంగా ఇంటిస్థలాలు ఇచ్చే ఇంటిస్థలాలు ఇచ్చే ఏర్పాట్లు చేశామని తెలి పారు. నిరుపేదలంతా దరఖాస్తులు ఇవా ్వలని, దరఖాస్తులను పరిశీలించి అర్హులకు ఉచితంగా ఇంటి స్థలాలు ఇస్తా మని అన్నారు. దరఖాస్తుతో పాటు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు జిరాక్స్‌లను జతపరచాలని కోరారు. ఈ సమావేశాల లో స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

*నార్కట్‌పల్లి, జూన్ 30 ప్రభాతవార్త*



ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నార్కట్‌పల్లి వివేరా హోటల్ లో ఏర్పాటు చేసిన వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్ మరియు నాయకులు కేక్ కట్ చేయించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బోలపేతానికి నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పని చేసి వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో పోకల దేవదాసు, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, దోసపాటి కోటయ్య, వేముల సత్తయ్య, సల్ల సతీష్, యాదయ్య రాజు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడి బాలుడు మృతి

*హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 30 ప్రభాతవార్త*



మండలంలోని వేపలసింగారం గ్రామానికి చెందిన షేక్ నాగుల్‌మీరా శుక్రవారం ఉదయం 7 గం.లకు పొలంలో దున్నుటకు తన టిఎస్ 05ఇసి 9719 నెం. ట్రాక్టర్‌పై తన కుటుంబంతో భార్య అమీనా, తండ్రి హుస్సేన్, పెద్ద కుమారుడు అంజద్, చిన్న కుమారుడు తన్వీర్‌లను ఎకి ్కంచుకొని వెళుతుండగా మార్గమధ్యలో సోము సోమిరెడ్డి పొలం వద్దకు వెళ్లగానే ట్రాక్టర్ అదుపుతప్పి పక్కనే ఉన్న పొలంలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. నాగుల్‌మీరా పెద్ద కుమారుడు షేక్ ఆంజద్ (7) అక్కడికక్కడే మరణించగా నాగుల్‌మీరాకు, భార్య అమీనాకు, తండ్రి హుస్సేన్‌కు బలమైన గాయాలు కాగా చికిత్సనిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని మృతు ని బాబాయి షేక్ ఫరీద్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ వెంకటరెడ్డి కేసు నమోదు చేయనైనదని తెలిపారు.

## కలెక్టరేట్ ఎదుట ధర్నాను విజయవంతం చేయాలి

*చిట్యాల రూరల్, జూన్ 30 ప్రభాతవార్త*



పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు, ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూలై 3వ తేదీన జిల్లా కలెక్టరేట్ ఎదుట ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమంలో ప్రజలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ కోరారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో శుక్రవారం జరిగిన డివైఎఫ్ఐ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. పేద ప్రజలకు ఇళ్లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని పేర్కొన్నారు. ఇంటి నిర్మాణానికి కేంద్రం రూ. 10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు ఇవ్వాలన్నారు. సొంత ఇంటి స్థలం లేని పేదలకు ఇంటి స్థలాలను పంపిణీ చేయాలని, అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు వెంటనే నిర్మించి ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు పంది నరేష్, వడ్డగాని మహేష్, నాయకులు గడ్డం నర్సిరెడ్డి, బొడ్డుపల్లి శ్రీను, విఘ్నేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రజా నాయకులు

*నార్కట్‌పల్లి, జూన్ 30 ప్రభాతవార్త*



నియోజకవర్గంలో ఎక్కడ కూడా ప్రజలు ఎకటువంటి ఇబ్బందులు పడకుండా నిరంతరం శ్రమిస్తూ రాత్రింబవళ్ళు వారి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న ప్రజానాయకులు చిరుమర్తి లింగయ్య అని స్థానిక నాయకులు, ప్రజలు ఆయనను ప్రశంసిస్తున్నారు. ఇటీవలి పట్టణ కేంద్రంలో రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నాయి. అయితే ఆ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పనులను వేగవంతంగ ఆపూర్తి చేసి ప్రజలకు ఎక్కడా కూడా ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆయన అధికారులను సూచించారు. శుక్రవారం రాత్రి ఏడు గంటల సమయంలో కూడా రోడ్డుపై జరుగుతున్న పనులను ఆయన సమీక్షించి మాట్లాడటం చూసి రాత్రి దాకా ప్రజల సమస్యలపై దృష్టి సారిస్తున్న ఆయన పని తీరుపై ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# అధిష్టానం అవకాశంఇస్తే సాగర్ నుంచి ఎమ్మెల్యేగా పోటీకి సిద్ధం

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి

ప్రభాతవార్త : నల్లగొండ



తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొనడంతోపాటు ఈ నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, పార్టీ అభ్యున్నతికి ఎంతో కృషి చేశానని పార్టీ అధిష్టానం గుర్తించి అవకాశం కల్పిస్తే నాగార్జున సాగర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఉట్లపల్లి మాజీ ఎంపిటిసి పాశం గోపాల్‌రెడ్డి చెప్పారు. శుక్రవారం నల్లగొండలోని జడ్పీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఉన్నదికి కృషి చేస్తున్నానని ఇప్పటికే తన ఆలోచనలను పార్టీ అధిష్టానానికి తెలియ జేశానన్నారు. పార్టీలో ప్రాధాన్యత ఉండాలని కోరుతున్నానని పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కూడా మంచి అవకాశంతో పాటు సముసిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారనీ తెలిపారు. గత ఎన్నికల్లో పార్టీ ఆదేశం మేరకు నోముల నరసింహయ్య తోపాటు ప్రస్తుత ఎమ్మెల్యే నోముల భగత్ గెలుపు కు పూర్తి సహకారం అందించామన్నారు. ఇప్పటికే నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో స్వచ్ఛందంగా సేవ చేస్తున్నానని ప్రజలకు తాగునీటి అవసరాల కోసం బోర్లు వేయడంతో పాటు స్కూల్ పిల్లలకు డ్రస్సులు బుక్స్ పెన్నులు టిఫిన్ బాక్స్‌లను అందజేయడంతో పాటు ప్రజల అవసరాల కోసం సేవ చేస్తున్నా నన్నారు. కెసిఆర్ ఆదేశాను సారం కరోనా సమయంలో కూడా ప్రజలకు అండగా ఉన్నానని కరోన సహాయం కింద పార్టీ నిధికి తనవంతుగా రూ. 50 వేలను అందించడం జరిగిందన్నారు. పార్టీ తన మీద పెట్టే ఈ బాధ్యతను అయినా చిత్తశుద్ధితో స్వీకరించి పనిచేసే న్యాయం చేస్తానన్నారు. ఈనెల 2న తన జన్మదినం సందర్భంగా గుర్రంపోడు మండల కేంద్రంలో వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని ప్రజలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. జిల్లా మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి సహకారం తనకు ఉంటుందని ఆశిస్తున్నానన్నారు. సమావేశంలో ఉట్లపల్లి సర్పంచ్ మదార్, పగిళ్ల రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

# దళితులు చదువును ఆయుధంగా చేసుకొని చైతన్యవంతులు కావాలి

## మనుషులంతా ఒక్కటే అనుకుంటే ఎలాంటి వివక్ష ఉండదు

## దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన దళిత బాంధవుడు ముఖ్యమంత్రి కెసిఆర్ -

సూర్యాపేట, జూన్ 30, ప్రభాతవార్త:




పౌరహక్కుల దినోత్సవంగా మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ మనుషులంతా ఒక్కటే అనే భావన ప్రతి ఒక్కరిలో ఉంటే సమాజంలో ఎవరి పట్ల ఎలాంటి వివక్షా ఉండదని మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణం 4వ వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్ లక్ష్మి మకట్ లాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. నిమ్న జాతుల పుట్టి ఎన్నో కష్టాలు ఎదుర్కొన్న అంబేద్కర్ జాతికి గొప్ప సందేశాన్ని అందించాలని రాజ్యాంగాన్ని రచించాడన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం చేస్తూ అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నాడన్నారు. దళితులు చదువును ఆయుధంగా చేసుకొని చైతన్యవంతులు కావాలని ఎన్నో గురుకులాలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్య, ఆహారాన్ని అందిస్తున్నాడని గుర్తుచేశారు. దళితులకు దళితబంధు ప్రవేశపెట్టి దళితుల జీవితాల్లో వెలుగులు నింపి దళిత బాంధవుడిగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిలిచారన్నారు. రాష్ట్రంలో జనరల్ స్థానమైన సూర్యాపేటలో మున్సిపల్ చైర్పర్సన్ గా ఒక దళిత మహిళగా తనను నియ మించిన అభినవ్ అంబేద్కరుడు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్రెడ్డి అన్నారు. కులాలను మనమే నిర్మించు కున్నామని మనుషులంతా ఒక్కటే అనే భావన ఉంటే ఎలాంటి వివక్ష ఉండదన్నారు. దళితులు చదువు ను ఆయుధంగా చేసుకొని జీవితంలో అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మకట్లాల్, చివేముల పిఏస్ ఏఎస్ఐ వెంకన్న, మున్సిపాలిటీ ఇంజనీరింగ్ సెక్షన్ డిఈ సత్య రావు, మున్సిపల్ అధికారులు గౌస్, వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌నగర్ పాఠశాలలో విద్యార్థులకు రాగిజావ

కట్టంగూర్, జూన్ 30 ప్రభాతవార్త



మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాల అంబేద్కర్ నగర్లో గత మూడు సంవత్సరాల నుండి దాతలు, ఎస్ఎంసి సభ్యుల సహకారంతో నిర్వహించ బడుతున్న రాగిజావ కార్యక్రమమును తిరిగి ఈ విద్యా సంవత్సరంలో శుక్రవారం మండల విద్యాధికారి మేక నాగయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలను దిగ్విజయంగా అమలు చేస్తున్న పాఠశాల యాజమాన్య కమిటీని, ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం విద్యార్థులకు రాగిజావన ప్రారంభించారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం నాయిని ఇందిరాదేవి, ఉపాధ్యాయులు ఎస్.రవికుమార్, స్వరూపారాణి, ఎస్ఎంసి చైర్మన్ మేడి శంకర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పోరాటాల ఫలితమే పోడు భూములకు హక్కు పత్రాలు

**తిరుమలగిరి సాగర్, జూన్ 30, ప్రభాతవార్త:** పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని సుదీర్ఘకాలం గిరిజనులు, గిరిజన సంఘాలు, వామపక్ష పార్టీలు చేసిన పోరాటాల ఫలితంగానే నేడు ప్రభుత్వం 4 లక్షల ఎకరాలపై హక్కు పత్రాలను ఇస్తుందని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. పోడు పోరాటంలో గిరిజనులు, గిరిజన సంఘాల నాయకులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని అసిఫాబాద్ బహిరంగ సభలో సీఎం కేసీఅర్ చీఫ్ సెక్రటరీని అదేశించడాన్ని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముడావత్ రవినాయక్, కొర్ర శంకర్‌నాయక్‌లు హర్షం వ్యక్తం చేశారు. రాష్టంలో గిరిజనులు, ఇతర పేదలు 13 లక్షల ఎకరాల్లో పోడు భూములను సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 ప్రకారం వారందరికి హక్కులు కల్పించాలని, గత 9 సంవత్సరాలుగా గిరిజనులు, గిరిజన సంఘాలు, వామపక్ష పార్టీలు విరోచితంగా పోరాటాలు నిర్వహించారని అన్నారు. కార్యక్రమంలో తదితరులు ఉన్నారు.

# ఘనంగా దుర్గా సహస్రనామ అర్చనలు

మేళ్ళచెరువు జూన్ 30 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా దుర్గా సహస్ర నామ కుంకుమార్చనలు, అభిషేకములు, హారతులు, భజనలు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార ్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణ మూర్తి శర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నేడు బొల్లేపల్లికి ఎమ్మెల్యే చిరుమర్తి రాక

కట్టంగూర్, జూన్ 30, ప్రభాతవార్త

మండలంలోని బొల్లేపల్లి గ్రామానికి శనివారం నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య రానున్నారు. ఈమేరకు బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బొల్లేపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారని, ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజ ప్రతినిధులు, పార్టీ నాయకులు హాజరుకావాల్సిందిగా కోరారు.

# రమేష్ దీన్‌దయాల్‌కు ఎంపిడిఓగా పూర్తి అదనపు భాధ్యతలు

పెద్దవూర, జూన్ 30 ప్రభాతవార్త:

జిల్లా ప్రజా పరిషత్తు నల్లగొండ కార్యాలయం అధీనములోని మండల ప్రజా పరిషత్ పెద్దవూర యందు పూర్తి అదనపు భాద్యతలపై మండల పరిషత్తు అభివృద్ధి అధికారిగా పనిచేయనున్న కె.విజయకుమారి ఎంపిఓగా వ్యక్తిగత కారణముల వలన సెలవుపై వెళ్లినందున జిల్లా ప్రజాపరిషత్ నల్లగొండ గారి ఆమోదం ప్రకారం రమేష్ దీన్‌దయాల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పూర్తి అదనపు భాద్యతపలై నియమించుచూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం పూర్తి అదనపు భాద్యతలపై మండల పరిషత్తు అభివృద్ధి అధికారిగా పనిచేయుచున్న కె.విజయకుమారి మండల పంచాయతీ అధికరాఇ రమేష్ దీన్‌దయాల్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండల ప్రజా పరిషత్ యొక్క మండల పరిషత్ అభివృద్ధి అధికారి పదవి పూర్తి భాద్యత లను అప్పగించవలసినదిగా, రమేష్ దీన్‌దయాల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి నకిరేకల్ గారు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి పదవి యొక్క పూర్తి అదనపు బాధ్యతలను శ్రీమతి విజయకుమారి మండల పంచాయతీ అధికారి నుండి తీసుకుని ఆచరణ నివేదిక సమర్పించవలసినదిగా ఆదేశించారు.

# ఎమ్మెల్యే కృషి తోనే డబుల్ రోడ్డు మంజూరు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కృషి వాళ్లనే మిర్జంపేట తార్పల్లి గ్రామాల మధ్య డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని ఎంపీపీ నూనేటి సంపత్ యదవ్,జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,సర్పంచ్ పుప్పాల నాగార్జున్‌రావు అన్నారు. తారుపల్లి నుండి మీర్జంపేట వరకు రెండు కోట్ల 30 లక్షలు నిధులు మంజూరు చేసినందుకు శుక్రవారం గ్రామంలో సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు గొడుగు రాజకుమార్,రైతుబంధు మండల కోఆర్డినేటర్ దేవయ్య,నాయకులు కలవల కిషన్‌రెడ్డి,సిరికొండ కొమురయ్య,ఉయ్యాల ఓదెలు మూల తిరుపతిగౌడ్,సతీష్,మల్లయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తుగా అఖిలపక్ష నాయకుల ఆరెస్ట్

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లా పర్యటన దృష్ట్యా పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండల అఖిల పక్షం నాయకులను ముందస్తు ఆరెస్ట్ చేసి కాల్వశ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ శుక్రవారం తరలించారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ జడ్పీటీసీ,ఎంపీటీసీ గుడెపు జనార్థన్ రెడ్డి,మాజీ సర్పంచ్ మాదాసి సతీష్,ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రణవేన శ్రీనివాస్,పాల రాజేశం,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రణవేన క్రాంతి,కాంగ్రెస్ నాయకులు పులి ఇంద్రకరణ్ రెడ్డి,గోలి సుధాకర్,బిజెపి నాయకులు పురుషోత్తం అనిల్,సిఐటియు మండల అధ్యక్షుడు కలవేన గట్టయ్య,సిఐటియు మండల కార్యదర్శి దొడ్ల రాజబాబు, ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు రామగల్ల సురేష్,తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే కృషి తోనే డబుల్ రోడ్డు మంజూరు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కృషి వాళ్లనే మిర్జంపేట తార్పల్లి గ్రామాల మధ్య డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని ఎంపీపీ నూనేటి సంపత్ యదవ్,జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,సర్పంచ్ పుప్పాల నాగార్జున్‌రావు అన్నారు. తారుపల్లి నుండి మీర్జంపేట వరకు రెండు కోట్ల 30 లక్షలు నిధులు మంజూరు చేసినందుకు శుక్రవారం గ్రామంలో సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు గొడుగు రాజకుమార్,రైతుబంధు మండల కోఆర్డినేటర్ దేవయ్య,నాయకులు కలవల కిషన్‌రెడ్డి,సిరికొండ కొమురయ్య,ఉయ్యాల ఓదెలు మూల తిరుపతిగౌడ్,సతీష్,మల్లయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భోజనం సరిగా పెడతలేరని విద్యార్థుల ధర్నా



చిట్యాల రూరల్, జూన్ 30 ప్రభాతవార్త పాఠశాలలో భోజనం సరిగా పెట్టడం లేదని శుక్రవారం విద్యార్థులు పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మదా ్యహ్న భోజనం రుచికరంగా ఉండడం లేదని, మెను ప్రకారం అందించడం లేదని ఆరోపిస్తూ విద్యార్థులు పాఠశాల ఎదుట రోడ్డుపై బైటాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ భోజనంలో మెను పాటించడం లేదని, సాంబారు పేరుతో చింతపండు పులుసుతో వేడినీళ్ల పోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన ్నం కూడా ముద్దగా ఉంటుందని, నీళ్లతో కూడిన కూరలు పెడుతున్నారని వాపోయారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు అక్కడికి చేరుకుని విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మదా ్యహ్న భోజనం రికార్డులను, మెనును పరిశీలించారు. సోమవారం ఏజెన్సీ నిర్వాహకుల, విద్యాకమిటీతో మాట్లాడి రుచికరమైన భోజనం అందించడానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ధర్నా విరమించారు. దీనిపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుగ్గోజు రామలింగాచారిని వివరణ కోరగా మెను ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనమే పెడుతున్నామని ఆయన పేర్కొన్నారు.

# మంత్రి సహకారంతోనే మండలానికి అధిక నిధులు: ఎంపీపీ నెమ్మాది బిక్షం




పెన్‌పహాడ్, జూన్ 30, ప్రభాతవార్త : స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సహకారంతోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి సూర్యాపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల కంటే పెన్‌పహాడ్ మండలానికి అధిక నిదులు కేటాయించడం జరిగిందని ఎంపీపీ నెమ్మాది బిక్షం అన్నారు. శుక్రవారం తన అద్యక్షతన నిర్వహించిన సర్వసభ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 9 సంవత్సరాల కాలంలో 600 కోట్లకు పైగా నిధులు వివిధ సంక్షేమ పథకాల ద్వారా మండలానికి చేకూరి అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలిపారు. అనంతరం వైస్ ఎంపీపీ గార్లపాటి సింగారెడ్డి మాట్లాడుతూ లింగాల క్రాస్ రోడ్డు నుంబి బక్కయ్యగూడెం వరకు యేండ్ల క్రితం నిర్మించిన మెటల్‌రోడ్ పాడైపోయి అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని మెటల్ రోడ్డును మళ్లీ నిర్మించాలని, అదేవిధంగా ఎస్సీ కాలనీ నుండి రెడ్డి కాలనీ వరకు ఉన్న లింకు రోడ్డును సీసీ రోడ్డుగా మార్చాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా చీదేళ్ల ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నీటి కొరత ఉందని వెంటనే పరిష్కరించాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. దోసపహాడ్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తగిన ఉపాధ్యాయులు లేరని అందువల్ల ప్రభుత్వ విద్య కుంటూ పడుతుందని సర్పంచ్ దొంగరి సుధాకర్ సభకు తెలిపారు. న్యూ బంజారా హిల్స్ తండా సర్పంచ్ దరావత్ బిక్షం నాయక్ ఎల్లప్పకుంట గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ కు ఆన్ ఆఫ్ లేకపోవడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకునే ఆస్కారం ఉందని సమస్యను విద్యుత్ అదికారులు వెంటనే పరిష్కరించాలని సభలో సంబంధిత అధికారులను కోరారు. వీరితో పాటు ఇంకా సర్పంచులు తమ గ్రామాల్లో సమస్యలను సబ దృష్టికి తీసుకురాగా ఎంపీపీ జోక్యం చేసుకొని అధికారులు గ్రామాల్లో ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీఓ బానాల శ్రీనివాస్, తాసిల్దార్ శేషగిరిరావు, పీఏసీఎస్ చైర్మన్‌లు వెన్న సీతారాంరెడ్డి, నాతలా జానకిరాంరెడ్డి, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి నిలయంగా నకిరేకల్ మున్సిపాలిటి : దైద రవీందర్



నకిరేకల్, జూన్ 30 ప్రభాతవార్త : నకిరేకల్ మున్సిపాలిటి అవినీతికి నిలయంగా మారిందని కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ ఆరోపించారు. నకిరేకల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికార పాలకవర్గం జేబులు నింపడానికి అక్షయ పాత్రగా మున్సిపాలిటి బడ్జెట్ తీర్మాణాలు చేస్తున్నారన్నారు. సంఖ్యాబలం ఉన్నదని మనం ఏది చెప్తే అదే తీర్మాణమనమన్నట్లుగా పావలా ఖర్చుచేసి రూపాయి చేశామని చూపిస్తూ స్థానిక శాసన సభ్యులు కనుసన్నల్లో జరుగుతుందన్నారు. షాదీ ఖానా కు కేటాయించిన స్థలం చదును చేయడానికి రూ. 5 లక్షలు, బాబాసాహెబ్‌గూడెం చెరువు శిఖం భూమి చదును చేయడానికి రూ.5లక్షల బిల్లుకు తీర్మాణమా అని ప్రశ్నించారు. ట్రాక్టర్‌లు, ఆటోలు, లైట్లు కొనాలని, బిల్డింగ్‌లు కూల్చాలని బిల్లులు, లోడర్లు అని రూ.8లక్షల బిల్లులు, రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నా కనకదుర్గ దేవాలయం సమీపంలో నాలా పూడిక పేరుతో రూ.5లక్షలు బిల్లులు ఎలా పెడతారని ప్రశ్నించారు. రూ.27 కోట్లు అప్పు తెచ్చి రోడ్లు నల్లగా చేస్తున్నారని ఇదంతా ప్రజలపై పన్నుల భారమని, డబ్బులు దుబారా చేస్తూ అప్పులు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. చెత్త సేకరణకు యూజర్ చార్జీల పేరుతో రూ.500 అని తీర్మాణం ఎలా చేస్తారన్నారు. బాబాసాహెబ్‌గూడెం గ్రామకంఠం భూమి 700 గజాల భూమిలో రూ.2లక్షలతో నర్సరి పెట్టారని, రూ.4కోట్ల విలువైన మున్సిపాలిటికి చెందిన 700 గజాల భూమి ప్రైవేటు సర్వే నెంబర్‌తో రిజిస్ట్రేషన్ అయ్యి కబ్జాకు గురైతే పాలకవర్గం ఏంచేస్తున్నారని ప్రశ్నించారు. మున్సిపాలిటి వార్డుల అభివృద్ధిలో భాగంగా వార్డుకి రూ.2లక్షలు ఇవ్వడం సరైంది కాదని, మోడల్ టౌన్‌గా అభివృద్ధి చేయాలంటే నిధులు ఇవ్వాలన్నారు. నకిరేకల్ మున్సిపాలిటి అవినీతిమయంగా మారిందని, రాబోయే రోజులలో ప్రజలకు స్థానిక శాసనసభ్యులు జవాబుదారీతనం సమాదానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# పెద్దిరెడ్డి రంగారెడ్డికి ఎమ్మెల్యే నివాళి

వేములపల్లి, జూన్ 30 ప్రభాతవార్త : మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన, మిర్యాలగూడ ఎంపిడిఓ జ్యోతిలక్ష్మీ మామ అయిన పెద్దిరెడ్డి రంగారెడ్డి నిర్యాణ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు పాల్గొన్నారు. ఈసందర్భంగా పెద్దిరెడ్డి రంగారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ, తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ ఇండస్ట్రియల్ కార్పోరేషన్ చైర్మన్, తిప్పన విజయసింహారెడ్డి, మిర్యాలగూడ మాజీ మార్కెట్ చైర్మన్, నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహనుమంతరెడ్డి,స్థానిక సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపిపి నంద్యాల శ్రీరాంరెడ్డి, బిఆర్‌ఎస్ మిర్యాలగూడ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ వేలిచేటి రామ కృష్ణతోపాటు స్థానిక నాయకులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# గ్రూప్ 4పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం

## ...తహసీల్దార్ ప్రమీల

త్రిపురారం,30జూన్,ప్రభాతవార్త : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహిస్తున్న గ్రూప్ 4పరీక్షల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ ,పరీక్షల నిర్వహణ రూట్ ఆఫీసర్ కెసి ప్రమీల తెలిపారు. శుక్రవారం స్థానికంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఆదర్శ పాఠశాల,లిటిల్ ఫ్లవర్, స్టాన్‌ఫర్డ్,ఆల్ఫా ఉన్నత పాఠశాలలో 1248మంది అభ్యర్థులు హాజరయ్యే పరీక్షలకు అవసరమైన అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. 5పరీక్షా కేంద్రాలలో లైసెన్ ఆఫీసర్లతో పాటు చీఫ్ సూపరిం డెంట్లు ప్రతి 24మంది అభ్యర్థులకు ఒక ఇన్విజిలేటర్ చొప్పున విధులు నిర్వహించడంతో పాటు అదనంగా రిజర్వ్ సిబ్బందిని నియమిం చినట్లు ఆమె తెలిపారు. ఉదయం, సాయంత్రం నిర్వహించే ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఒక గంట ముందు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని ,పరీక్షలకు పావుగంట ముందు గేట్లను మూసివేయనున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణలో పూర్తి నిబంధనలను,పారదర్శకతను పాటించి అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా,అవసరం ఉన్న చోట సీసీ కెమెరాలను నియోగించను న్నామన్నారు. పరీక్ష కేంద్రాలలో 144సెక్షన్ అమలులో ఉంటుందని, విధుల్లో వైద్యఆరోగ్య సిబ్బందితో పాటు అంగన్వాడి సిబ్బందిని వినియో స్తున్నట్లు తెలిపారు.ఆమె వెంట నాయబ్ తహసీల్దార్ గాదె సైదులు,ఎంఆర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్, తదితరులు ఉన్నారు.

# వీడిన రఘురాములు హత్యకేసు మిస్టరీ



## పట్టించుకోవడంలేదని భర్తను హత్య చేయించిన భార్య

## విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన డిఎస్పీ నాగేశ్వర్‌రావు

దేవరకొండ,30జూన్,ప్రభాతవార్త: దేవరకొండ పట్టణ శివారులో శేరిపల్లి రోడ్డులో మిషన్ కాంపౌండ్ చర్చి సమీపంలో జూనన 27ణ జరిగిన పులిజాల రఘురాములు హత్య కేసు మిస్టరీ వీడింది.భర్త పట్టించుకోవడంలేదని భార్య హత్య చేయించినట్లు డిఎస్పి తెలిపారు. ఈ కేసు వివరాలు శుక్రవారం డిఎస్పీ మేక నాగేశ్వర్‌రావు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పట్టణంలోని పాత రామాలయం కాలనీకి చెందిన మృతుడు పులిజాల రఘురాములు,శ్రీలక్ష్మికి 13సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.పట్టణంలో బట్టల షాపు నిర్వహిస్తూ జీవిస్తున్నారు. మృతుడు రఘురాములు జల్సాలకు అలవాటుపడి రోజు మద్యం సేవించి ఇంటికి వస్తుండేవాడు.తన భార్య శ్రీలక్ష్మిని పట్టించుకోవడంలేదు. ఇదే అలుసుగా తీసుకుని బిఎన్‌రెడ్డి నగర్,హైద్రాబాద్‌కు చెందిన చిలకరాజు అరుణ్ మృతుడి భార్య శ్రీలక్ష్మితో పరిచయం పెంచుకుని,రోజూ ఇన్‌స్టాగ్రామ్‌లో కాల్స్ మాట్లాడేవాడు. తన భర్త వేధింపులు తట్టుకోలేక తనని ఏవిదంగానైనా అడ్డు తొలగించుకోవాలని ఒక సంవత్సరం క్రితం నుండి హైద్రాబాద్‌కు చెందిన చిలకరాజు అరుణ్‌తో తన భర్తను చంపమని, 5లక్షల రూపాయలు ఇస్తానని అరుణ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. అందులో భాగంగా రెండుసార్లు చంపడానికి ప్రయత్నించి విఫలం కావడంతో , జూన్ 26న అరుణ్‌తో పాటు హైద్రాబాద్‌కు చెందిన ముక్కెర భాను(26) ,పెనుగొండ్ల రవితేజ(24)సుచిత్రలు కలిసి అరుణ్ షిఫ్ట్ డిజైర్ కారులో దేవరకొండకు వచ్చారు. నిందితుడు అరుణ్ మృతుడు రఘురాములుకు ఫోన్ చేసి దేవరకొండలో మిషన్ కాంపౌండ్ దగ్గర ఉన్నాం , డబ్బులు తీసుకుని రమ్మనగా,మృతుడు రఘురాములు 8:30గంటల సమయంలో మిషన్ కాంపౌండ్ దగ్గరకు వెళ్లాగా, చిలకరాజు అరుణ్, ముక్కెర భాను,పెనుగొండ రవితేజ,సుచిత్రలు కారులోనుండి దిగి అతని దగ్గరకు వచ్చి చంపాలనే ఉద్దేశంతో పథకం ప్రకారం ముగ్గురు కలిసి మృతుడు రఘురాములుతో గొడవపడి కింద పడవేసి లేవకుండా అతనిని పట్టుకున్నారు. చిలకరాజు అరుణ్ తనతో తెచ్చుకున్న సైనేడ్ మందును మృతుడు రఘురాములు నోటిలో,ముక్కులో వేసి చనిపోయేవరకు మూతి,ముక్కును గట్టిగా మూసివేశారు.రఘురాములు చనిపోయాడని నిర్ధారించుకుని అక్కడినుండి తిరిగి హైద్రాబాద్ వెళుతూ మార్గమద్యలో చిలకరాజు అరుణ్ మృతుడి భార్య అయిన శ్రీలక్ష్మికి రాత్రి 10గంటల సమయంలో ఇన్‌స్టాగ్రామ్‌ద్వారా కాల్ చేసి నీ భర్త రఘురాములును చంపేశామని చెప్పాడు.ఈ హత్యపై మృతుడు రఘురాములు తండ్రి చంద్రమౌళి అనుమానం వ్యక్తం చేస్తూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఒప్పుకున్నారు. రఘురాములును హత్య చేసిన కేసులో 5మంది నిందితులుగా ఉన్నారు. సుచిత్ర అను ఒక నిందితురాలు పరారిలో ఉన్నదని, నిందితుల వద్దనుండి ఒక కారు,సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ వెల్లడించారు. ఈ సమావేశంలో సిఐ పరుశురాం, ఎస్ఐ సతీష్ పాల్గొన్నారు.

# గ్రూప్ ఫోర్ట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**-పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ జనార్ధన్ రెడ్డి**
**అధికారులతో వీడియో కాన్ఫరెన్స్**



భువనగిరి ప్రభాతవార్త : గ్రూప్ 4 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ జనార్ధన్ రెడ్డి అధికారులకు సూచించారు. శనివారం నిర్వహించే గ్రూప్ 4 పరీక్షల ఏర్పాట్లపై ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రూప్ 4 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్షా కేంద్రాలలో ఇబ్బందులు లేకుండా చూడాలని, ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించడంతోపాటు సిబ్బందిని సమన్వయ పరుచుకొని సకాలంలో సిబ్బంది హాజరయ్యేలా ఆదేశించాలని సూచించారు. చీఫ్ సూపరింటెండెంట్ గదిలో సిసి కెమెరాల రికార్డింగు ఉండాలని, పరీక్షా కేంద్రాలలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని సూచించారు. జిల్లా ఇన్చార్జి కలెక్టర్ దీపక్ తివారి జిల్లాలో పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు వివరిస్తూ పరీక్షల నిర్వహణకు 70 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, దీని కోసం 18 రూట్లను రూపొందించడం జరిగిందని, పరీక్షల నిర్వహణకు 70 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 74 మంది లైజనింగ్ అధికారులు, 38 మంది రూట్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని, జిల్లాలో మొత్తం 19,800 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయనున్నట్లు తెలుపుతూ పరీక్ష నిర్వహణలో నిబంధనలను పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి, చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఉపేందర్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, కలెక్టరేట్ విభాగం సూపరింటెండెంట్లు శ్రీనివాసరాజు, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.




## పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

**తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపిన సీఐటీయూ**



భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త : పోచంపల్లి మధ్యాహ్న భోజన కార్మికులకు గత విద్యా సంవత్సరం నుండి సెప్టెంబర్ నుండి నేటి వరకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బోగ భాగ్య మాట్లాడుతూ .. మధ్యాహ్న భోజన కార్మికులు అప్పు తెచ్చి అనేక కష్టాలు పుడుతూ విద్యార్థులకు వంట చేసి పెడుతున్నారని విద్యార్థులకు పెండింగ్ వేతనాలు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు కేంద్ర పరిధిలోని ఉన్న బిల్లులను కార్మికులకు చెల్లించారని కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో గొప్పలు చెప్తున్నా మాత్రం కార్మికుల పట్ల వివక్షత చూపుతూ కార్మికులను ఏ మాత్రం పట్టించుకోకుండా వారితోటి వెట్టి చాకిరి చేయించుకుంటూ వారిని అప్పుల పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్నటువంటి బిల్లులను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా సీఐటీయూ మండల కన్వీనర్ మంతాల మధు మాట్లాడుతూ .. మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లుల చెల్లించి వారికి పెరుగుతున్న తరగకుండా కనీస వేతనాలు నిర్ణయించి అమలు చేయాలని, అదేవిదంగా వారి సమస్యల పరిష్కారం కోసం జూలై నెల 10, 11 మండల వ్యాప్తంగా పలు రూపాలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, అదేవిదంగా 12వ తేదీ జిల్లా వ్యాప్తంగా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు అన్నారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో అంజమ్మ, వెంకటమ్మ, కవిత, సరస్వతి, యాదమ్మ, సాలమ్మ, లక్ష్మీబాయ్, బొందమ్మ, శివమ్మ, సరోజన, జ్యోతి, వసంత, కవిత, లలిత, జయమ్మ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ప్రణాళిక రూపకల్పనలు గణాంకాల పాత్ర గొప్పది

**-ఇన్చార్జి కలెక్టర్ దీపక్ తివారి**

భువనగిరి ప్రభాతవార్త: సామాజిక, ఆర్థిక, ప్రణాళిక విధాన రూపకల్పనలో గణాంకాల పాత్ర గొప్పదని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జూన్ 29న ప్రొఫెసర్ పి.సి. మహాలనబీస్ జయంతి పురస్కరించుకొని 17వ జాతీయ గణాంక దినోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. పి.సి.మహాలనబీస్ దేశానికి ఒనగూరే వనరుల కోసం, వాటి గణాంక వివరాల ప్రాధాన్యత కోసం ఆయన చేసిన కృషి గొప్పదని అన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని జూన్ 29న భారత ప్రభుత్వం జాతీయ గణాంకాల దినోత్సవం జరుపుకుంటున్నదని, సామాజిక, ఆర్థిక, ప్రణాళిక విధాన రూపకల్పన లో గణాంకాల పాత్ర గురించి అవగాహన కల్పించడానికి జరుపుకుంటున్నామని తెలిపారు. రోజువారి జీవితంలో గణాంకాల వాడకం, విధానాలను రూపొందించడంలో గణాంకాలు ఎలా సహాయపడతాయో అన్న విషయంలో ప్రజలను చైతన్యవంతం చేయాలని, జాతీయ గణాంకాల దినోత్సవం 2007 సంవత్సరము నుండి జరుపుకుంటున్నామని అన్నారు. గణాంక దర్శినిలో జనాభా, వాతావరణం, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, విద్య, రవాణా, కమ్యూనికేషన్, బ్యాంకింగ్, ఫైనాన్స్, ఎకానమీ, సోషల్ సెక్యూరిటీ తదితర అన్ని శాఖలకు సంబంధించిన అంశాలు వివరంగా ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గణాంక దర్శిని పుస్తకాన్ని జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాసరెడ్డితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూక్యా మాన్యా నాయక్, స్టాటిస్టికల్ అధికారి రాజ్యం, ఉపగణాంక అధికారులు, మండల ప్లానింగ్, స్టాటిస్టికల్ సిబ్బంది పాల్గొన్నారు.






## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



మఠంపల్లి జూన్ 30 ప్రభాతవార్త : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించా రు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్ కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వాహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీనర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కందూరు ఉత్సవంలో పాల్గొన్న మంత్రి



సూర్యాపేట, జూన్ 30, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని 7వ వార్డు చిలుకల బజార్లో కొలువై ఉన్న యాకోబ్ షా వలి బాబా, జాన్ పహాడ్ సైదులు బాబా దర్గాల వద్ద కందూరు ఉత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీస్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా బీఆర్ఎస్ నాయకులు కుంచం రాజేందర్, దర్గా కమిటీ అధ్యక్షులు బోరే మోహన్‌లు మంత్రికి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సన్మానించి ఘనస్వాగతం పలికారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు




కొండమల్లేపల్లి, జూన్ 30 ప్రభాతవార్త : చదువుతోనే మంచి భవిష్యత్ ఉంటుందని అప్‌గ్రేడ్ క్లాస్‌రూం ఫౌండర్స్, ఎన్ఆర్ఐ తేరా కోటిరెడ్డి, ఎలిజిబెత్‌లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పి ఉన్నత పాఠశాలలో గ్రంథాలయాన్ని ప్రారంభించి నిర్వహణ కోసం సుమారు రూ.80వేలు వెచ్చించి విద్యార్థులకు ఉచితంగా 800పుస్తకాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నాది పెద్దఅడిశర్లపల్లి మండలంలోని రాంపురం గ్రామానికి సుమారు 20 సంవత్సరాల క్రితమే అమెరికా వెళ్లి అక్కడే స్థిరపడినప్పటికీ మాతృభూమిలో కొంత సేవా కార్యక్రమాలు నిర్వహించడం కోసం అప్‌గ్రేడ్ క్లాస్‌రూం ఫౌండేషన్ సంస్థ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ప్రస్తుతం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు ఎంపిక చేసుకుని వాటి అవసరమైన సౌకర్యాలు కల్పనతో పాటు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బీద, మధ్య తరగతి విద్యార్థులకు చేయూత అందించడమే సంస్థ లక్ష్యమని అన్నారు. విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. లైబ్రరీ పుస్తకాలతో విద్యార్థి మేథోశక్తి అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం వారిని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మంద సత్యనారాయణ, చిలువేరు శ్రీనివాసులు, కొర్ర లోక్యానాయక్, నల్లా నర్సింహ, ఫౌండేషన్ సిబ్బంది శ్రీహరి, పిల్లి రవి, అనంత్‌రెడ్డి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల సంక్షేమం డిడిపితోనే సాధ్యం

**చింతపల్లి,30జూన్,(ప్రభాతవార్త):**

బడుగు బలహీన వర్గాల సంక్షేమం డిడిపితోనే సాధ్యం అని తెలుగుదేశం పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన టిడిపి కార్యవర్గ కమిటి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మండల కమిటిని ఏర్పాటు చేసి మాట్లాడుతూ తెలుగు దేశం ఆవిర్భావంతోనే బడుగు బలహీన వర్గాలసంక్షేమం పేదవారి చేయూత కూడు,గూడు,గుడ్డ అనే నినాదంతో అభివృద్ధి చేసి రాష్ట్ర ప్రగతికి నారా చంద్రబాబునాయకుడు తీసుకున్న నిర్ణయం శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి రహదారులు,నీరు, మీరు సమభావన సంఘాలు ,మహిళాభివృద్ధి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో జరిగిందని గుర్తు చేశారు. హైద్రాబాద్ అభివృద్ధి చంద్రబాబు హయాంలో టిడిపి ప్రభుత్వంలో జరిగిందని అన్నారు. చింతపల్లి మండల అధ్యక్షుడు యాచారం రవీందర్‌గౌడ్‌ను ఉపాధ్యక్షులుగా,దోటి సంతోష్ , పెరికేటి యాదగిరిచారి,ప్రధాన కార్యదర్శిగా వీరమల్ల నర్సయ్యగౌడ్, లష్కర్ జహంగీర్, కోశాధికారి రెడ్డిమోని పెద్దయ్య, అధికార ప్రతినిధి కొమ్ము



యాదయ్య, జాంభవలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాణిజ్య విభాగం ఉప్పల రమేష్, కోతి అమరేందర్‌రెడ్డి, సిద్దిక్ బాబ,రేణుకుంట్ల వెంకటయ్య, ఎల్లంకి శేఖర్, వివిధ గ్రామాల కార్యకర్తలు ,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పిఎస్ నియోజకవర్గ సదస్సును విజయవంతం చేయండి

**చింతపల్లి,30జూన్,(ప్రభాతవార్త):**

జులై 7న ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేవరకొండ నియోజకవర్గంలో ఏర్పాటు చేసే ఎమ్మార్పిఎస్ నియోజకవర్గ సదస్సును విజయవంతం ఎమ్మార్పిఎస్ టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ మాదిగ అన్నారు. శుక్రవారం చింతపల్లి ఎక్స్ రోడ్డువదనద ఆయన ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ 2014లో మొదటి అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించింది కానీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఆ తీర్మానాన్ని చెత్తబుట్టలో వేసి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాలని, మాదిగలంతా ఏకమై జులై 7న జరగబోయే దేవరకొండ నియోజకవర్గ సదస్సుకు ప్రతి గ్రామంలోనుండి



అధిక సంఖ్యలో బయలుదేరి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చందంపేట మండల అధ్యక్షులు,జిల్లా కార్యదర్శి దర్శనం శివలాలు, రామకృష్ణ, శ్రీను, ప్రశాంత్, సిసి పాలు, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలి

**చండూరు,30జూన్,(ప్రభాతవార్త):**

మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని, బకాయిలో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని చండూరు సిఐటియు మండల కన్వీనర్ మోగుదాల వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు పిలుపుమేరకు శుక్రవారం చండూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు బకాయిలో ఉన్న 10నెలల ఏరియర్స్, రెండు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిదంగా మేడే సందర్భంగా పెంచిన వెయ్యిరూపాయల వేతనం కూడా ఇవ్వలేదని అన్నారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చండూరు సిఐటియు కమిటి అధ్యక్షులు అనపర్తి చిన్న వెంకన్న, సిఐటియు కార్యదర్శి కత్తుల



సైదులు,కోశాధికారి బీవంగి నాగరాజు,ఉపాధ్యక్షులు నలగంటి లింగస్వామి, అనప్తి దానయ్య,బుష్నాక కృష్ణయ్య,అనపర్తి పెద్ద అంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# 3న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

**చండూరు/గట్టుప్పల్,30జూన్,(ప్రభాతవార్త):**

అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని జులై 3న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి కర్నాటి మల్లేశం అన్నారు. శుక్రవారం గట్టుప్పల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండ్లస్థలాలు ఉన్నవారికి 3లక్షల రూపాయలు కేటాయిస్తామని చెప్పి ఇంతవరకు నెరవేర్చలేదని రాష్ట్రప్రభుత్వంపై ధ్వజమెత్తారు. అర్హులైన సొంత ఇంటి స్థలం ఉన్నవారికి 5లక్షలు, నిరుపేదలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వాలు పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాల భూములను



ఇండ్ల స్థలాలకే కేటాయించాలన్నారు.అదేవిదంగా లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని, నాబార్డు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణ పరిమితి పెంచి రైతులకు పంట రుణాలుగా ఇవ్వాలని కోరారు.అధికారులు కల్తీ విత్తనాల వ్యాపారం కొనసాగుతున్న అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, జిల్లా అధికారులు నిఘా3ఆ పెట్టి కల్తీ విత్తనాలు అమ్మే షాపులపై తనిఖీలు నిర్వహించి,కల్తీ విత్తనాలను అరికట్టాలని,షాపులను సీజ్‌చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఇండ్ల స్థలాలు పేదలకు ఇస్తామని చెప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని, పేద ప్రజలకు న్యాయం జరగాలంటే ప్రజా సంఘాల ఐక్య పోరాట వేదిక ఆధ్వర్యంలోఉద్యమాలు చేయక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు చాపల మారయ్య, మండల కమిటి సభ్యులు బొట్టు శివకుమార్, కర్నాటి సుదాకర్, పగిళ్ల శ్రీనివాస్, కుకునూరు నాగేష్, దోటి శేఖర్,ఎండి రబ్బాని, పడసబోయిన యాదగిరి, అచ్చిన శ్రీనివాస్, ఖమ్మం రాములు, దుబ్బాక రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**చింతపల్లి,30జూన్,(ప్రభాతవార్త):**



చింతపల్లి మండల కేంద్రం మాల్ పట్టణ కేంద్రంల శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ వేదికగా చైర్మన్ పగడాల ముత్తు పుట్టినరోజు సందర్భంగా కర్నన్ ఘట్ జీవన్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీచేయడంతో పాటు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు,పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# మృతుని కుటుంబానికి అండగా ఉంటాం

**త్రిపురారం,30జూన్,(ప్రభాతవార్త):**



మండలంలోని అల్వాల్ పాడు గ్రామానికి చెందిన బొల్లిగొర్ల వెంకన్న హత్యకు గురికావడంతో శుక్రవారం ఎమ్మెల్యే నోముల భగత్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించాలను ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.అనంతరం ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, సర్పంచులు చెవుల రామయ్య,జొన్నలగడ్డ రమేష్‌రెడ్డి,కేశ శంకర్,నాయకులు గుండ్లపల్లి వెంకట్‌రెడ్డి, పోషబోయిన సైదులు యాదవ్ రాయనబోయిన వెంకన్న,శీలం వెంకటేశ్వర్లు, చంద్రమోహన్, సత్యనారాయణ,మట్టయ్య, శంకర్‌రెడ్డి,తదితరులు ఉన్నారు.

**కాంగ్రెస్ నాయకుల పరామర్శ:**

మృతుడు బొల్లిగొర్ల వెంకన్న కుటుంబాన్ని శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ నాయకులు పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి,తదితరులు ఉన్నారు.

# నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ

**హాలియా, (ప్రభాతవార్త). జూన్ 30:**



హాలియా మున్సిపాలిటీలోని లక్ష్మీనర్సింహా గార్డెన్స్‌లో శుక్రవారం నిర్వహించిన తిరుమలగిరి(సాగర్) మండలం బోయగూడెం గ్రామానికి చెందిన వర్కాల రవీందర్‌రెడ్డి కుమారులు గుణశేఖర్‌రెడ్డి, హేమంత్‌రెడ్డిల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా చిన్నారులను ఆయన ఆశీర్వదించారు. కార్యక్రమంలో అనుముల మండల ఎంపీపీ సుమతిపురుషోత్తం, బసిరెడ్డిపల్లి సర్పంచ్ నరాల కొండయ్య, మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజుయాదవ్, పట్టణ బీఆర్ఎస్ నాయకులు కూన్‌రెడ్డి కృష్ణారెడ్డి, మాజీ డైరెక్టర్ అవుల సైదులు, ముస్లీం మైనార్టీ నాయకులు అంజాద్‌ఖాన్, బోయగూడెం గ్రామ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ కూన్‌రెడ్డి లింగారెడ్డి, మాలే సత్యంరెడ్డి, మదారిగూడెం గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి బురుగు సైదులు, బీమ్లానాయకట్, రమేష్, మండలి శ్రీనివాస్‌యాదవ్, పొదిల మల్లయ్యయాదవ్, చల్లా మురళియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చౌళ్లరామారంలో పాముపారిన బండమీద రంగులపట్టీల గుర్తింపు

అడ్డగూడూర్ 30 ప్రభాతవార్త
మండలంలోని చౌళ్లరామారం సర్వే నెంబర్ 295లో పాముపారిన బండగా పిలవబడే వరువు బండపై క్వార్ట్ సిరల గుర్తులను, గాఢమైన రంగు రాతి పట్టిని శుక్రవారం గుర్తించినట్లు కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు జక్కుల విజయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాతిలో ఎన్నో ఖనిజాలుంటాయని గ్రానైట్ ఉపరితలంలో రంగుల పట్టీలు ఏర్పాడడానికి అవే కారణమని అన్నారు. కొన్ని సందర్భాలలో రంగు రాతి పట్టీలు రాయి ఉన్నంత దూరం వ్యాపించి ఉంటాయన్నారు. సిరల రూపంలో గాఢమైన రూపంలో కనిపించే పదార్థం రాతిలోని బలహీన ప్రాంతంలో కూడి ఉంటుందని మెటామార్ఫిజమ్, మాగ్మాటిజమ్ మధ్యలో మిగ్మటైజేషన్ ఒక భౌగోళిక ప్రక్రియ వలన రాతిలో జరిగిన చొరబాటుతోనే గాఢవర్ణ పదార్థం ఏర్పడుతుందని చెప్పారు. పరిశోధనలో భాగంగా అవక్షేప శిలలు, మాగ్మా శిలలు ఏర్పడేటప్పుడు పగుళ్లలో రాక్ ఫ్లూయిడ్స్ చేరిపోతాయని తెలుస్తున్నట్లు తెలిపారు. గ్రానైట్ శిలలు ఏర్పడేటప్పుడు పెద్ద పెద్ద పగుళ్ల మాగ్మా ద్రవ పీడనం వల్ల రాతి ద్రవాలతో నింపబడతాయని అనుకూలించిన పరిస్థితులలో మాగ్మాలోని వైవిధ్యమైన లోహ మూలకాలు రాతి సిరల్లోకి చేరిపోయి గ్రానైట్లలో రాతి సిరలు ఏర్పడడం సర్వ సాధారణమని అన్నారు. ఇప్పటికి 280-250 కోట్ల సంవత్సరాల కింద భూమి మీద రాళ్ల ఏర్పడిన కాలంలోనే ఈ రాతి సిరలు ఏర్పడి ఉంటాయని అభిప్రాయపడ్డారు. ఆయన వెంట కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులు చకిలం వేణుగోపాల్‌రావు, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీరామోజు హరగోపాల్ ఉన్నారు.



# ప్రతి ఉద్యోగి బదిలీపై వెళ్లడం సహజం

తిరుమలగిరి 30 ప్రభాతవార్త
ప్రభుత్వ ఉద్యోగం చేసే ప్రతి వ్యక్తి ఒకచోట నుండి మరో చోటుకు బదిలీపై వెళ్లడం సహజమని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ వెంటం రమణ అన్నారు. శుక్రవారం తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసి పదోన్నతి పొంది బదిలీపై వెళ్లిన గురుస్వామి, సంధ్యరాణి, పూలమ్మలకు సిబ్బంది ఆధ్వర్యంలో సన్మానం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి విధులు నిర్వహించే చోట ప్రజలకు మంచి సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, సిహెచ్ఓ బిచ్చునాయక్, ఆయుష్ డాక్టర్ పద్మావతి, పల్లె దవాఖానా డాక్టర్లు, సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీరాంసాగర్ జలాలు ఇచ్చింది కాంగ్రెస్

తిరుమలగిరి 30 ప్రభాతవార్త
తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాలకు ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని పిసిసి సభ్యులు గుడిపాటి నర్సయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ ప్రాంతానికి నీళ్లు వచ్చాయని అన్నారు. గోదావరి జలాలు బిఆర్ఎస్ నాయకులు తాము తీసుకొచ్చామని చెప్పుకోవడం మందికి పుట్టిన బిడ్డను ఎత్తుకొని ముద్దాడిన సామెతలా ఉదన్నారు. శ్రీరాంసాగర్ జలాల కోసం మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్.దామోదర్‌రెడ్డి అనేక ఉద్యమాలు చేసి గోదావరి నీళ్లు తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. 2009 వెలిశాల ప్రాంతంతో శ్రీరాంసాగర్ కాలువను అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డితో జల పూజ చేయించి ప్రారంభించినప్పుడు ఈ మంత్రి ఎమ్మెల్యే ఎక్కడో ఉన్నారో వారే గుర్తు తెచ్చుకోవాలని అన్నారు. తుంగతుర్తి ప్రగతి నివేదన సభలో బిఆర్ఎస్ మేమే నీళ్లు తెచ్చామని చెప్పుకున్నారని ప్రగతి నివేదన సభ కాదని ప్రగతి నిరోధకుల సభ అని అన్నారు. కెటిఆర్ మాట్లాడుతుండగానే ప్రజలు సభా ప్రాంగణం నుంచి బయటకు వెళ్లడమే దీనికి నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై.నరేష్, పట్టణశాఖ అధ్యక్షులు పేరాల వీరేష్, ఎంపిటిసి జమ్మిలాల్, కందుకూరి అంబేద్కర్, హాఫీజ్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్‌బెడ్ రూమ్‌లు ఇవ్వాలి

కేతేపల్లి, జూన్30, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ రాష్ట్రం లోపల ఇల్లు లేని పేదలందరికీ ఇంటి స్థలం, ఉంటే రూ. 3లక్షలు దశలవారీగా నిర్మాణానికి ఇస్తామని ప్రకటించడం జరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో సీకు, సిమెంట్, ఇసుక, ఇటుక అన్నిటి ధరలు విపరీతంగా పెరగడం అనేది జరిగింది. ప్రభుత్వం ప్రకటించిన డబ్బులతో బేస్మెంట్ కూడా కట్టలేని స్థితి ఉన్నది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు కేంద్ర ప్రభుత్వం రూ. 5లక్షల చొప్పున ఇవ్వాలని అలాగే గతంలో ప్రభుత్వం పేదలకు ఇళ్ళ స్థలాలు కేటాయించింది. చేసుకోలేదు. ఫలితంగా ప్రభుత్వం ఇల్లు కట్టుకోలేదని నెపంతో తిరిగి ఇళ్ళ స్థలాలను తీసుకొని ఇతర అవసరాలకు వాడుతున్నది. ఇంటి స్థలం లేని పేదలందరికి ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి కావలసిన ఆర్థిక సహాయం అందించాలి. రాష్ట్రంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ఇప్పటికి పంపిణీ చేయలేదు. వెంటనే పంపిణీ చేయాలని తెలంగాణ ప్రజా సంఘాల ఐక్యవేదిక కమిటి డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో బొజ్జ చినవెంకులు, సిహెచ్ మారయ్య, తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్-4 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

తిరుమలగిరి 30 ప్రభాతవార్త



నేడు జరగనున్న టిఎస్‌పిఎస్‌సి గ్రూప్-4 నిర్వహించే పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి చేశామని చీఫ్ సూపరిండెంట్ వేముల బాలరాజు తెలిపారు. శుక్రవారం విధులు నిర్వహించే సిబ్బందికి సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలగిరి మున్సిపాలిటీలోని అనంతారం మోడల్ స్కూల్లో 384 మంది, మున్సిపాలిటీ కేంద్రంలోని ఫాతిమా హైస్కూల్లో 240 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అభ్యర్థులు సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రంలోని అనుమతించరని తెలిపారు. పరీక్ష సమయం 10 గంటలకు ప్రారంభమైన 9.45 నిమిషాలకు పరీక్ష కేంద్రం గేట్లు మూసివేస్తామని తెలిపారు. అందుకే అభ్యర్థులు రెండు గంటల ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఫాతిమా హైస్కూల్ పరీక్ష కేంద్రం చీఫ్ సూపర్‌వైజర్ రామాంజనేయులు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జియంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా ర్యాలీ కార్యక్రమం

కేతేపల్లి, జూన్30, ప్రభాతవార్త:




జియంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆజాదీ కి అమృత్ మహోత్సవంలో భాగంగా రోడ్డు భద్రతా ర్యాలీ నిర్వహించడం జరిగింది. విద్యార్థులు రోడ్డు ప్రమాదాలు ట్రాఫిక్ నియమాలు స్లోగన్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, బుచ్చిరెడ్డి, జియంఆర్ సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి ప్రోగ్రాం ఆఫీసర్ రవితేజ హెచ్‌ఆర్ సతీష్ ఎన్‌హెచ్‌ఏఐ ప్రతినిధి సందీప్ కుమార్ సుమారు 150 మంది పాల్గొన్నారు.

# గ్రూప్ 4 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి తహశీల్దార్ సైదులు

నాగార్జున సాగర్, జూన్30, ప్రభాతవార్త:



గ్రూప్ 4 పరీక్షలకు నాగార్జునసాగర్‌లో ఐదు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు శుక్రవారం పెద్దవూర తహశీల్దార్ సైదులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు పరీక్ష సమయానికి కంటే ముందే అభ్యర్థులు చేరుకోవాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ఏదైనా ఒక గుర్తింపు కార్డును తీసుకొని రావాలన్నారు. పైలాన్ కాలనీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు 240 మంది డిఏవి పాఠశాల నందు 120 మంది హిల్‌కాలనీ బిసి గురుకుల పాఠశాల యందు 264 మంది, సెయింట్ జోసెప్ పాఠశాల యందు 360 మంది, ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు 336 మంది, నాగార్జునసాగర్‌లో ఐదు పరీక్షా కేంద్రాల్లో 1320 గ్రూప్ 4 అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.

# నూతనముగా లయన్స్ క్లబ్ ఆఫ్ తిప్పర్తి

*నల్లగొండ కల్చరల్, జూన్30, ప్రభాతవార్త:*
లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320ఈ నిర్వహిస్తున్న మీల్స్ ఆఫ్ వీల్స్ నేటికి 360వ రోజు చేరుకున్న సందర్భంగా జిల్లా గవర్నర్ తీగల మోహన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లాలో నూతనముగా ఏర్పాటు చేయబడిన 4 క్లబ్‌ల చార్టర్ ప్రసిడెంట్ మరియు సభ్యులు పాల్గొన్నారు. నూతనముగా ఏర్పాటు చేయబడిన లయన్స్‌క్లబ్ ఆఫ్ తిప్పర్తి చార్టర్ ప్రసిడెంట్ లయన్ గుండా సత్యనారాయణ, లయన్స్ క్లబ్ నల్లగొండ జెమ్స్ చార్టర్ ప్రసిడెంట్ లయన్ రామ్మోహన్ వంగాల, లయన్స్ క్లబ్ నల్లగొండ న్యూ లైఫ్, లయన్స్ క్లబ్ హైట్స్ సభ్యులు మరియు మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ సతీష్‌కుమార్ కోడె , సహాయ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ.సిహెచ్ పుల్లారావు, శివశంకర్, సిహాద్రి, జెల్ల దశరథ, చిలుకూరి రామకృష్ణ, గట్టుపల్లి రవీందర్‌రెడ్డి, మందడి నర్సిరెడ్డి, వివిధ క్లబ్



అధ్యక్షులు, జోన్ చైర్మన్ అల్లుబెల్లి ఆదిరెడ్డి, గట్టుపల్లి రవీందర్‌రెడ్డి, వివిధ క్లబ్‌ల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# గ్రూప్ 4 అభ్యర్థులకు మార్గదర్శకాలను సూచించిన సాగర్ సిఐ బీసన్న

*నాగార్జునసాగర్, జూన్30, ప్రభాతవార్త:*
నాగార్జునసాగర్ సిఐ బీసన్న గ్రూప్ 4 పరీక్షలు రాసే అభ్యర్థులకు వారు పాటించాల్సిన మార్గదర్శకాలు వివరించారు. శనివారం జరిగే గ్రూప్ 4 పరీక్షకు నాగార్జనసాగర్‌లో 5 పరీక్షా కేంద్రాలలో పరీక్ష వ్రాయడానికి హాజరయ్యే అభ్యర్థులకు మరియు పుర ప్రజలకు కొన్ని ముఖ్యమైన సూచనలు గ్రూప్ 4 ఎగ్జామ్‌కి సంబందించి రెండు పేపర్‌లు వుంటాయి. పేపర్1 టైమింగ్స్ ఉదయము 10 గంటల నుండి మధ్యాహ్నం12.30 గంటల వరకు వుంటుంది కనుక అభ్యర్థులను ఉదయము 8 గంటల నుండి 9.45 గంటల వరకు ఎగ్జామ్ హాల్‌లోకి అనుమతించబడును. అతరువాత ఎగ్జామ్ సెంటర్ గేట్స్ మూసివేయబడిను. గ్రూప్ 2 పేపర్ మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రము 5.00 గంటల వరకు నిర్వహించబడును కనుక అభ్యర్థులను 2.15 గంటల వరకు మాత్రమే ఎగ్జామ్ సెంటర్‌లోకి అనుమతించబడును ఆ తరువాత ఎగ్జామ్ సెంటర్ గేట్స్ మూసివేయబడును. అభ్యర్థులందరూ ఎగ్జామ్ సెంటర్‌కి హాల్ టికెట్‌తో పాటు, ఫోటో కలిగి వున్న ఏదైనా ఒక ఐడెండింటి కార్డ్ అనగా ఆధార్/పాన్/డ్రైవింగ్/లైసెన్స్ /ఓటర్ఐడి/పాస్ పోర్ట్ మొదలగునవి అభ్యర్థి గుర్తింపు కొరకు తీసుకురావాలని లేని యెడల పరీక్ష కేంద్రంలోని అనుమతించబడరు. పరీక్ష కేంద్రములోకి సెల్‌ఫోన్‌లు, స్మార్ట్‌ఫోన్లు, వాచ్‌లు, క్యాలిక్యులేటర్, టాబ్లెట్స్, పెన్‌డ్రైవ్స్, బ్లూటూత్ ఎక్విప్మెంట్స్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను, అదేవిధముగా వ్యాల్లెట్స్, హాండ్ బాగ్స్ మరియు



రైటింగ్ పాడ్స్ మొదలగు వస్తువులు అనుమతించబడవు. అభ్యర్థులు తప్పనిసరిగా చెప్పులు మాత్రమే ధరించవలెయును. షూస్ ధరించిన యెడల పరీక్ష కేంద్రములోకి అనుమతించబడరు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. కనుక పరీక్షా కేంద్రాల వద్ద 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడటము కానీ ఎలాంటి సభలు సమావేశాలు కానీ నిర్వహించకూడదు. నాగార్జునసాగర్‌లోని హిల్ కాలనీ మరియు పైలాన్ కాలనీలో మొత్తం 5 ఎగ్జామ్ సెంటర్‌లలో 1320 మంది అభ్యర్థులు గ్రూప్ 4 పరీక్ష వ్రాయడానికి హాజరవుతున్నారు. కనుక పరీక్ష ప్రశాంతముగా నిర్వహించడానికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి: డిఈఓ అశోక్

*మోతె, జూన్ 30, ప్రభాతవార్త:*
ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని డీఈఓ అశోక్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని నామవరం ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనికీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను ప్రదానోపాధ్యాయుని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. పాఠశాలలో వసతుల గురించి విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనాన్ని, పాఠశాలలో ల్యాబ్‌ను పరిశీలించారు. మన ఊరు మన బడి కింద చేపడుతున్న నిర్మాణ పనులను పరిశీలించి పెండింగ్‌లో ఉన్న పనులనని త్వరతగతిన పూర్తి చేయాలని గుత్తేదారుని ఆధేశించారు. ఉపాధ్యాయులు తప్పక సమయపాలన పాటించాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బీఎల్ఎన్ చారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

*ఆలేరు, జూన్ 30, ప్రభాతవార్త:*



జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు పట్టణ కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలలను మండల నోడల్ అధికారి రవీందర్ నాయక్ జేఎంజే ఎవరెస్ట్ పాఠశాలలను శుక్రవారం న ఆకస్మికంగా తనికీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలను తనిఖీ చేసి పాఠశాల గుర్తింపు, ఫైర్ సేఫ్టీ, స్టోర్ నిర్వహణ, ఫీజ్ స్ట్రక్చర్ టీచర్ డీటెయిల్స్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన మండలం నోడల్ అధికారి, నోడల్ అధికారితో పాటు సీఆర్‌పీ తిరుపతి ఉన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం: ఎమ్మెల్యే

*ఆలేరు, జూన్ 30, ప్రబాతవార్త:*



క్రీడలతో మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వం పెంపొందించబడతాయని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున స్థానిక జెడ్‌పీహెచ్ఎస్ హై స్కూల్ ఆవరణంలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి బాలికల పుట్బాల్ జట్టు ఎంపిక జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వంలో గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మన్ మొరిగాడి మాదవి వెంకటేష్‌గౌడ్, పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్, గౌడ్ ఉమ్మడి నల్గొండ జిల్లా పుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మండల విద్యాదికారి జింగిటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మగౌరవం కోసమే రాజీనామా

*జాజిరెడ్డిగూడెం 30 ప్రభాతవార్త*



బిఆర్ఎస్ పార్టీ మాదిగలకు అన్యాయం చేస్తుందని మాదిగల ఆత్మగౌరవం కోసమే రాజీనామా చేస్తున్నట్లు గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మెన్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మందుల సామేలు అన్నారు. శుక్రవారం అర్వపల్లిలో విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. 60 సంవత్సరాల ఆంధ్ర పాలకుల విముక్తి కోసం తెలంగాణ ఉద్యమం జరిగిందన్నారు. నిజాం కాలం నుండి నేటి వరకు మాదిగలకు అవమానం జరిగిందని, ఈ పదేండ్ల పాలనలో మాదిగలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు ఏందని ప్రశ్నించారు. 2001 టిఆర్ఎస్ ఆవిర్భావం నుండి పార్టీ కోసం అహర్నిషలు కృషి చేశానన్నారు. బిఆర్ఎస్ పార్టీ మాదిగలకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. గురువారం తిరుమలగిరిలో ఏర్పాటు చేసిన ప్రగతి నివేదన సభకు తనకు ఏలాంటి సమాచారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## మన ఊరు మన బడి పనులు పరిశీలన

*మోతె, జూన్ 30, ప్రభాతవార్త:*



మన ఊరు మన బడి కార్యక్రమంలో బాగంగా నాబార్డ్ టీమ్ మెంబర్ ఎన్ సత్యనారాయణ మండల పరిధిలోని మోతె, నామవరం, బురకచర్ల గ్రామాల్లోని ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలో చేపడుతున్న పనులను పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో మన ఊరు మన బడి కింద చేపట్టిన పనులను పరిశీలించి పనులు ప్రారంబం కానీ పాఠశాలలో త్వరగా పనులు ప్రారంబించి, పనులు ప్రారంభమైన వాటిలో త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోపాలరావు, ప్రధానోపాధ్యాయులు వెంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చెట్ల ముకుందాపురంలో పౌరహక్కుల దినోత్సవం

*పెన్‌పహాడ్, జూన్ 30, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా పౌర హక్కుల దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా దళిత సంఘం జిల్లా నాయకులు కట్టెల విజయ్‌కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన బారత రాజ్యాంగ నిర్మాణంలో బాగంగా ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించడం వల్ల ఆ రాజ్యాంగ రిజర్వేషన్ పలాలను దళితులు అనుభవిస్తూ అంబేద్కర్ ఆసియా సాదన కోసం ప్రతి ఒక్క దళితుడు కృసి చేయాలని కోరారు. దళితులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ వారి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక పథకాలు తీసుకురావాలని దళితులకు ప్రత్యేకంగా సబ్ ప్లాన్ నిధులను కేటాయించి వాళ్ల యొక్క అభివృద్ధికి తోడ్పడాలని వాళ్లు వ్యవసాయం చేసి జీవించి అభివృద్ధిలోకి రావటానికి మూడు ఎకరాల భూమి పంపిణీ చేయాలని అర్హులైన వారికి దళిత బందు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుందరి మట్టయ్య, వీఆర్ఏ వెంకటయ్య, అంజనపల్లి జానయ్య, వెంకటయ్య, కొండమీది రోశయ్య, రాంపంగు ప్రవీణ్, మధు, లక్ష్మీ, జయమ్మ, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు, దుస్తుల, బెడ్ షీట్లు, నగదు పంపిణీ

**వేములపల్లి, జూన్ 30 (ప్రభాతవార్త)**

వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన కీ.శే. తాళ్ల లింగయ్య 9వ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఆయన కుమారుడు గ్రంథాలయ భవన నిర్మాణదాత తాళ్ల వెంకటేశ్వర్లు అశోక కుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రంథాలయం ముందు ఏర్పాటు చేసిన తాళ్ల లింగయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని కడుపేదరికంతో బాధ ఉన్నటువంటి చింతకాయల లింగమ్మ, బ్రహ్మచారి, చంద్రకళల కుటుంబానికి తాళ్ల లింగయయ జ్ఞాపకార్థం దుస్తులు, బెడ్ షీట్స్‌తోపాటు ఒక్కొక్క కుటుంబానికి రూ.500 ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా గ్రామపంచాయితీ సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ ప్రవీణ్ మాట్లాడుతూ మానవసేవ మాధవసేవగా భావించి ఆమనగల్లు గ్రామానికి చెందిన శ్రీ.శే. తాళ్లలింగయ్య పేరు పదికాలాలు మదిలో ప్రజల చిరస్థాయిగా ఉండాలనే ఆశయం తమ తల్లిదండ్రులపై ఉన్నటువంటి భక్తిభావంతో ఆయన



కుమారుడు తాళ్ల వెంకటేశ్వర్లు అశోకకుమారిల ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు కొండ వెంకన్న, ముండ్ల కళ్యాణ్ యాదవ్, మద్దెబోయిన చిన్నవెంకన్న, కేశవులు, బచ్చు వెంకన్న, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, గ్రంథాలయ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదభీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**దేవరకొండ,30జూన్,(ప్రభాతవార్త):**

పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. కొండమల్లేపల్లి మండలంలోని వర్ధమనిగూడెం గ్రామానికి చెందిన బిఆఎస్ పార్టీ కార్యకర్త రావుల శివ ఇటీవల మృతి చెందాడు.శివ బిఆర్ఎస్ ప్రమాదభీమాలో సభ్యత్వం పొందడంతో భీమా పథకం కింద మంజూరు అయిన 2లక్షల రూపాయల చెక్కును శుక్రవారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మృతుడి భార్య రావుల జ్యోతికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అందజేస్తుందన్నారు.ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా పార్టీ కార్యకర్తలు బాధ్యత తీసుకోవాలని కోరారు.కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన ప్రమాదభీమా పథకంలో సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్,



రైతుబంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, ఉజ్జిని నరేందర్‌రావు, ముడవత్ మంతునాయక్, ముడవత్ సురేష్, రావుల రమేష్, నేనావత్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవ కోసం కృషి చేస్తాం: వనితడైమండ్ క్లబ్

**మిర్యాలగూడ రూరల్, జూన్ 30 (ప్రభాతవార్త)**

సమాజానికి సేవ చేయడం అదృష్టంగా భావించి ముందుకు వెళ్లాలని , డైమండ్ వనితక్లబ్ అధ్యక్షురాలు రాయపూడి అశాలత అన్నారు. శుక్రవారం స్థానికంగా వనితడైమండ్‌క్లబ్ నూతన కమిటిని ఏర్పాటు చేశామని , అధ్యక్షురాలుగా రాయపూడి అశాలత, ప్రధానకార్యదర్శిగా మాశెట్టి గీత, కోశాధికారిగా సామా సంతోషిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే మీల్స్ ఆన్‌వీల్స్ 234 రోజులుగా పేదలకు అన్నదా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఇకపై ప్రభుత్వ అసుపత్రికి చికిత్స కోసం వచ్చే రోగులకు, బంధువులకు మధ్యాహ్నభోజనం ఏర్పాటు చేస్తున్నామని, హెల్త్‌క్యాంపులు నిర్వహిస్తామని, సమాజ సేవ కోసం ముందుకు వచ్చే వారి సహాయ సహకారాలతో మరింత సేవ చేసేందుకు సమిష్టిగా కృషి చేస్తామన్నారు. సమాజ సేవకు తమ అవసరమున్న ప్రతి చోట పనిచేసేందుకు ఎప్పుడు ముందుంటామన్నారు. త్వరలోనే నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాశెట్టి (డైమండ్)




శ్రీను, ఏమూరి భాగ్యలక్ష్మి, రాయపూడి జగన్నాధరావు, లయన్స్‌క్లబ్ మిర్యాలగూడ ఉపాధ్యక్షులు కోల సైదులుముదిరాజ్, బాల వెంకటేశ్వరనాయుడు, మిట్టపల్లి భాస్కర్, మురహరి తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి న్యాయం చేయాలంటూ..విద్యుత్ కార్యాలయం ఎదుట ఆందోళన

**మిర్యాలగూడ క్రైం, జూన్ 30 (ప్రభాతవార్త)**

విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోయిన కాంట్రాక్ట్ వర్కర్ బైరం నగేష్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ బంధువులు, మాలమహానాడు నేతలు శుక్రవారం విద్యుత్ డిఈ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. దామరచర్ల మండలకేంద్రానికి చెందిన బైరం నగేష్ గురువారం ఓ రైతు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మరమ్మతులు చేస్తూ విద్యుత్‌షాక్‌తో మృతి చెందాడు. ఈ సంఘటనకు విద్యుత్ సిబ్బంది బాధ్యులంటూ, కనీసం మానత్వం లేకుండా సంఘటన జరిగిన తర్వాత అందుబాటులో లేకుండా పారిపోయారని, మృతుని కుటుంబానికి తగిన న్యాయం జరగాలంటూ దామరచర్ల నుండి మృతుని భార్య మమత ఎనిమిది నెలల బాలునితో న్యాయం చేయాలంటూ రోధించిన తీరు కలచి వేసింది. మృతుని కుటుంబ సభ్యులు, కుల సంఘాల నాయకులు తరలివచ్చి ఆందోళన చేపట్టినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో ఒక దశలో రోడ్డుపై బైఠాయించారు. అనంతరం పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళనకారులతో మాట్లాడి విద్యుత్ ఎడిఈతో న్యాయం జరిగేలా చేస్తానని హామీ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, బెజ్జం సాయి, సందీప్, తాళ్లపల్లి



విజయ్, బైరం నర్సయ్య, దామరచర్ల సర్పంచ్ బంటు కిరణ్, బైరం గోపి, పాక ప్రసాద్, పల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణను పరామర్శించిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**చందంపేట,30జూన్,(ప్రభాతవార్త):**

చందంపేట మండల కేంద్రానికి చెందిన సత్యనారాయణ అనారోగ్యంతో హైద్రాబాద్ మ్యాక్సీ క్యూర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఆయనను శుక్రవారం దేవరకొండ శాసన సభ్యులు,నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా సత్యనారాయణకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఎమ్మెల్యే సూచించారు.ఆయన వెంట యాసాని రాజవర్ధన్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## నేడు టిడిపి జనరల్‌బాడి సమావేశం

**నకిరేకల్, జూన్ 30 (ప్రభాతవార్త) :**

నకిరేకల్‌లోని వినాయక బంకెట్‌హాల్‌లో ఉదయం 11గంటలకు టిడిపి జనరల్‌బాడి సమావేశం అనంతరం నకిరేకల్ పట్టణ నూతన కమిటిల ఎన్నిక నిర్వహిస్తున్నట్లు నకిరేకల్ మున్సిపల్ పట్టణం తాజామాజీ అధ్యక్షులు వసువులేటి కృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి టిడిపి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి యాతాకుల అంజయ్య హాజరవుతారని తెలిపారు. సమావేశానికి పార్టీ ముఖ్యనాయకులు, అభిమానులు, క్రియాశీలక సభ్యులు హాజరుకావాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో కార్మికుడు మృతి

**మిర్యాలగూడ క్రైం, జూన్ 30 (ప్రభాతవార్త)**

మిర్యాలగూడ మండలం బాదలాపురం వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బీహార్‌కు చెందిన వలస కార్మికుడు మహేష్‌కుమార్(26) మృతి చెందగా మరో కార్మికుడు బినోద్‌కుమార్ తీవ్రంగా గాయపడి సంఘటన చోటు చేసుకుంది. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నర్సింహులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బీహార్ రాష్ట్రం పూర్ణిమ జిల్లా చాంద్‌పూర్ బంగా మండలం బోటటప్రా గ్రామానికి చెందిన మృతుడు గత రెండేళ్లుగా మండలంలోని యాద్గార్‌పల్లి శివారులోని లక్ష్మీప్రసన్న రైస్



ఇండస్ట్రీస్‌లో కూలీగా పనిచేస్తున్నారు. కాగా నిత్యావసర సరుకులు తెచ్చేందుకు తోటి కార్మికుడు బినోద్‌తో కలిసి మిర్యాలగూడ వెళ్లి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు రోడ్డు డివైడర్ గ్రిల్స్ తగిలి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మరొక కార్మికుడికి తీవ్రగాయాలు కావడంతో అసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పరిశ్రమ యాజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ నర్సింహులుగౌడ్ తెలిపారు.

## నిరుపేద మృతుడు రోశయ్య కుటుంబానికి బీర్ల ఐలయ్య ఆర్థిక సహకారం

**ఆత్మకూరు(ఎం), (ప్రభాతవార్త) :**



ఆత్మకూరు గ్రామంలోని నిరుపేద దళిత కుటుంబానికి చెందిన మాంద్ర రోశయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం సాయంత్రం మృతిచెందగా శుక్రవారం వారి స్వగృహంలో మృతుడు రోశయ్య భౌతిక దేహానికి స్థానిక సర్పంచ్ జెన్నాయికోడే నగేష్ నివాళులు అర్పించారు. అదేవిధంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల ఐలయ్య సహకారంతో రూ.5వేలు నగదును తక్షణ సహాయం కింద అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, పాక్స్ డైరెక్టర్ నోముల వెంకటరెడ్డి, వార్డు సభ్యుల వేముల లావణ్య, నర్సింహా, నాయకులు, కట్టెబోల హన్మంత్‌గౌడ్, బొంత అంజయ్య, నాగం శ్రీరాంరెడ్డి, చిత్తర్ల అనిల్, గుండెగాని గుండెగాని కిరణ్, యాస సుభాష్‌రెడ్డి, పైళ్ళ మహేష్, పైళ్ళ మమేష్‌లు, దిగోజు భర్, ఎగలందుల పవన్,పాల్గొన్నారు.

# విజయవంతమైన పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమం

మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు మున్సిపాలిటీలోని 6వ వార్డు ఇందిరానగర్ కాలనీలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశానుసారం మోత్కూరు ఆర్.ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ మాట్లాడుతూ .. నాడు సమాజంలో అట్టడుగు వర్గాల వారిపై నెట్టబడిన అపస్మృతులు, అవమానాలు ఇంకా ఇప్పుడు కూడా ఉన్నాయా అంటూ అటువంటి పరిస్థితులు మీకు ఎదురైతే తెలియజేయాలని, కాలనీ వాసులకు పూర్వం ప్రభుత్వం ఇచ్చిన వ్యవసాయం భూమిలో సాగు చేసుకుంటుండగా దాని సమస్య ఉన్న విషయాన్ని ఆర్ఐ దృష్టికి తీసుకుపోగా సానుకూలంగా స్పందించారు. ఇందిరానగర్ కాలనీకి బుజిలాపురం మెడికల్ సబ్ సెంటర్ 5 కిలోమీటర్ల దూరం ఉండడంతో రవాణా సౌకర్యం కూడా లేనందున ఈ కార్యక్రమంలో పాల్గొన్న మోత్కూరు మెడికల్ ఆఫీసర్ హేమంత్‌కుమార్‌ని కోరగా అంగన్‌వాడీ దగ్గర ప్రతి నెల ఏర్పాటు చేసే ఎన్‌హెచ్‌సీ క్యాంపుకు మోత్కూరు పీహెచ్‌సీ నుండి ఒక డాక్టర్‌ను పంపి కాలనీ వారికి వైద్యం అందేలా చూస్తానన్నారు. తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా .. అధికారులు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూవో ప్రసన్న, మోత్కూరు ఏఎస్సై పొలినేని కరుణాకర్, హెడ్ కానిస్టేబుల్ శ్రీశైలం, గ్రామస్తులు గడ్డం నర్సిహ్మా, కందుకూరు సాయిలు, జిట్ట సోమయ్య, కందుకూరి భిక్షం, దాసరి కనకయ్య, జిట్ట చింతయ్య, కందుకూరి నర్సయ్య, దాసరి చంద్రయ్య, గడ్డం మారయ్య, కందుకూరి సురేందర్, దాసరి నరేష్, జంగ నర్సయ్య, గడ్డం స్వామి, దాసరి నవీన్‌కుమార్, దాసరి యాదయ్య, బుషిపక వినోద్, సివ్వి నర్సింహ్మా, మహేష్, దాసరి కృష్ణయ్య, ఎం.లక్ష్మయ్య, డీ.మల్లికార్జున్, మహిళలు, రెవెన్యూ, మున్సిపాలిటీ సిబ్బంది విక్రమ్‌రెడ్డి, కందుకురి లక్ష్మయ్య, మత్స్యగిరి ఆశావర్కర్‌లు జే.రేణుక, కే.లలిత, డీ.వసంత తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నాయకుడు లింగారెడ్డికి పితృవియోగం

మోటకొండూరు ప్రభాతవార్త:



మండలంలోని చాడ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బతి లింగారెడ్డి తండ్రి రాంరెడ్డి శుక్రవారం మరణించడంతో మోటకొండూర్ మండల కాంగ్రెస్ శ్రేణులు వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జెట్ట అంజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాడ శశిధర్‌రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ బోజ్జంకి మహేందర్‌రెడ్డి, ఆత్మకూరు పీఏసీఎస్ వైస్ చైర్మన్ గంధమల్ల జహంగీర్, చాడ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈర్ల మైసయ్య, కురెళ్ల మురళి, గుర్రాల జహంగీర్, గంధమల్ల అబ్రహం, మూస్కాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బీజేపీ కార్యక్రమం

వలిగొండ ప్రభాతవార్త:

మండలంలోని నాగారం గ్రామంలో బూత్ అధ్యక్షులు పోలు నాగయ్య గౌడ్, మందుల నాగరాజు ఆధ్వర్యంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల గురించి మోదీ అవినీతి రహిత పాలన గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ భందారపు లింగస్వామి, జిల్లా నాయకులు ఏలె చంద్ర శేఖర్ పాల్గొని మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలన్నీ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటుందని కేంద్రం నిధులు కూడా మత నిడులుగా చెప్పుకొని ప్రజలను మోసం చేస్తున్నారు అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎగిరే జెండా బీజేపీ మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగెల్లి సుధాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి సత్తయ్య, కనతాల అశోక్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రాచకొండ కృష్ణ, భచ్చు శ్రీనివాస్, బందారపు రాములు, ప్రధాన కార్యదర్శి మారోజు అనిల్‌కుమార్, కందిగట్ల లక్ష్మయ్య గౌడ్, బర్ల సత్తయ్య, గొలనుకొండ అశోక్, రాధరపు మల్లేశం, బాశవాడ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్‌గా కన్నెమోని శంకర్‌యాదవ్

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

భూధాన్‌పోచంపల్లి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల ఇంచార్జ్‌గా కన్నెమోని శంకర్‌యాదవ్ నియమింపబడ్డారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు విడుదల చేసిన నియామక పత్రాలలో శంకర్‌యాదవ్‌ను నియమిస్తున్నట్లు ఆ నియామక పత్రంలో పేర్కొని ఉంది. ఈ సందర్భంగా శంకర్ యాదవ్ మాట్లాడుతూ .. నాపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పోచంపల్లి మండల ఇంచార్జ్‌గా నియమించిన కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, పోచంపల్లి మండల అధ్యక్షులు పాక మల్లేష్‌యాదవ్, తడక వెంకటేష్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్‌యాదవ్‌కు అభినందనలు తెలిపారు.



# ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్

రాజాపేట ప్రభాతవార్త:

భారతీయ జనతా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాజాపేట మండల కేంద్రంలో నిర్వహించిన ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ వట్టిపలిలన శ్రీనివాస గౌడ్ పాల్గొన్నారు. గత తొమ్మిది సంవత్సరాల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు వస్తేనే అభివృద్ధి, ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. కరపత్రాలను పంపిణీ చేసి కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్రానికి ఇస్తున్న నిధులను ఆయన వివరించారు. ప్రజలలో బిఆర్‌ఎస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత ఉందని శ్రీనివాస గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాయితి బాల్‌రెడ్డి, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, పాల సంఘం సొసైటీ చైర్మన్ గాండ్ల నర్సింగరావు, మాజీ సర్పంచి బిక్కకుదురు బాలయ్య, బీజేపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, టౌన్ ప్రెసిడెంట్ ఎర్రగోకుల వినోద్, భూక్య శ్రీనివాస్ నాయక్, కోయ మధు, పెంట వెంకటేష్, చిన్నం శశి, గణేష్, రాజు, నూతన డైరెక్టర్ చిగుళ్ల సిద్ధులు, బీజేపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# విస్తృతంగా ఇంటింటికి బీజేపీ కార్యక్రమం

మోత్కూరు ప్రభాతవార్త :



కేంద్రంలోని ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ 9 సంవత్సరాల పరిపాలనలో సాధించిన విజయాలు పురోగతిపై ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో మున్సిపల్ కేంద్రంలోని పోతాయిగడ్డ 7,8వ బూత్‌లలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వల్పకాలిక విస్తరక్ బోనం రామ్‌రెడ్డి పాల్గొని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డ్ మెంబర్ కొనటం నాగార్జునరెడ్డి, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షులు బయ్యని రాజు, ప్రధాన కార్యదర్శులు సజ్జనం మనోహర్, మరాటి అంజయ్య, కొప్పుల మధు, లెల్లెల బాల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పాల చైర్మన్ గాండ్ల నర్సింగరావును సన్మానించిన వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేటలోని మదర్ డైరీ పరిధిలోని పాల సొసైటీ చైర్మన్‌గా ఏడవసారి ఎన్నికైన బీజేపీ నాయకులు గాండ్ల నర్సింగరావును శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. గత ఆరు సంవత్సరాలుగా సొసైటీ అభివృద్ధి కోసం, పాడి రైతుల సంక్షేమం కోసం గాండ్ల నర్సింగరావు చేస్తున్న సేవలు కృషి అభినందనీయమని అన్నారు. మదర్ అయ్యేందుకు గాండ్ల నర్సింగరావు చేసిన కృషి వెలకట్టలేనిదని వటిపల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాయితి బాల్‌రెడ్డి, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఉట్కూరి అశోక్‌గౌడ్, మాజీ సర్పంచ్ బిక్కకుదురు బాలయ్య, బీజేపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, టౌన్ ప్రెసిడెంట్ ఎర్రగోకుల వినోద్, సంగేమ్ మధు, భూక్య శ్రీనివాస్‌నాయక్, కోయ మధు, పెంట వెంకటేష్, చిన్నం శశి, గణేష్, రాజు, నూతన డైరెక్టర్ చిగుళ్ల సిద్ధులు, బీజేపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు చైర్మన్ నర్సింగరావును నూతన డైరెక్టర్‌గా ఎన్నికైన చిగుళ్ల సిద్ధులులను వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ సన్మానించి అభినందించారు.



# పాల సంఘం చైర్మన్‌గా జిట్టా కిషన్ యాదవ్ ఎన్నిక

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రాథమిక పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం ఎన్నికల్లో నూతన చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన యువజన నాయకుడు జిట్ట కిషన్ యాదవ్ ఎన్నికయ్యారు, డైరెక్టర్లుగా కొడారి రామస్వామి, ఎద్దు నర్సింలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ వీసం రాజయ్య, వార్డు సభ్యులు గుంటి మల్లేశ్ యాదవ్, జేరిపోతుల చంద్రయ్య, కాంగ్రెసు్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పుల మల్లేశం, ఐలయ్య, కో ఆప్షన్ సభ్యులు దేవరుప్పుల బాలయ్య, మాజీ ఉపసర్పంచ్ దానబోయిన మల్లేశం,



నాయకులు పల్లపు వెంకటయ్య, బాల్ నర్సయ్య, కృష్ణ ప్రవీణ్, ఉప్పలయ్య, సత్తయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పాల సంఘం చైర్మన్ బిఆర్ఎస్‌లో చేరిక


**తుర్కపల్లి ప్రభాతవార్త:**



మండలంలోని గంధమల్ల గ్రామానికి చెందిన పాల సెంటర్ చైర్మన్ సాగర్ల ఎల్లేష్ యాదవ్, సిరిగిరి కనకయ్య డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో శుక్రవారం చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాగర్ల వాణి పరమేష్ యాదవ్, ఉపసర్పంచ్ మాడిశెట్టి భాస్కర్, వెంకట్‌రెడ్డి, వెంకటేష్, అశోక్, సురేందర్, కృష్ణయ్య, కనకయ్య, రవి, ఇస్తారి కుంభ మల్లేష్, జక్కుల కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కులం, మతం తేడా లేకుండా ప్రజలంతా అన్నతమ్ముల్లా కలిసి మెలిసి ఉండాలి

**వలిగొండ ప్రభాతవార్త:**




కులం, మతం తేడా లేకుండా ప్రజలంతా అన్నతమ్ముల్లలా కలిసి మెలిసి ఉండాలని తహసిల్దార్ గణేష్‌నాయక్ సూచించారు. శుక్రవారం మండలంలో పులిగిల్ల గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఎస్సీ కాలనీలో సర్పంచ్ జక్క వెంకట్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామప్రజలు మాట్లాడుతూ.. గ్రామంలో కులాల కతీతంగా కలిసి మెలిసి ఉంటామని గుడి, బడి నీటి పంపులు అన్ని చోట్ల కలిసి మెలిసి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అంజిరెడ్డి, ఎంపీటీసీ బండారి ఎల్లయ్య వెముల అమరేందర్, బోడ్డు రాములు, మంద సామేలు, శ్రీలత, ఆశా వర్కర్ సుజాత, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 4 పరీక్షలకు సర్వం సిద్ధం

**వలిగొండ ప్రభాతవార్త:**

నేడు నిర్వహించే గ్రూప్ 4 పరీక్షలకు అధికారులు రెండు సెంటర్లు శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పవిత్రాత్మ ఉన్నత పాఠశాలలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, అధికారుల సూచనలు శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్‌లో 192 మంది, పవిత్రాత్మ ఉన్నత పాఠశాలలో 192 మంది పరీక్షలు వ్రాయనునానన్నరు. అభ్యర్థులు పరీక్ష సమాయానికి గంట ముందు చేరుకోవాలని, అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించి రావాలని, ఎలక్ట్రానిక్స్ పరికరాలు, వాచీలు, మొబైల్ ఫోన్స్ అనుమతి లేదని, తప్పనిసరిగా హల్ టెకిట్, గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండాలని, పరీక్ష కేంద్రల వద్ద 144 సెక్షన్ అమలు ఉంటుందని సూచించారు.



## మొగిలిపాక పాల ఉత్పత్తి దారుల పరస్పర సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక

**వలిగొండ ప్రభాతవార్త:**



మండలంలోని మొగిలిపాక గ్రామంలో గల పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకోవడం జరిగింది. చైర్మన్‌గా పబ్బు సత్తయ్య, డైరెక్టర్ గుండెపురి అంజయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వారిని శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమనబోయిన బిక్షపతి, ఉపసర్పంచ్ నరసింహ, సింగిల్ విండో వైస్ చైర్మన్ బిక్షపతి, పాల సంఘం మాజీ చైర్మన్ నరసింహా, మాజీ సర్పంచ్ శంకరయ్య, మాజీ పాల సంఘం చైర్మన్ సురేందర్, పాల ఉత్పత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ

**వలిగొండ ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో ఎంఆర్‌సీ భవనంలో ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అలీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సుమారు రూ.7లక్షల విలువైన 580 స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఆర్‌సీ దాచెపల్లి ప్రకాశ్‌గుప్త, లయన్స్ క్లబ్ చౌటుప్పల్ సేవా అధ్యక్షులు కాసుల వెంకటేశం, ట్రెజరర్ కొసనం రాంరెడ్డి, డీసీ నంబర్ గోశిక కర్ణాకర్, సేవ భారత్ జిల్లా ఇంచార్జి వేముల హరికృష్ణలు పాల్గొని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆలకుంట శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, కిరణ్ కుమార్, జనార్దన్‌రెడ్డి, శ్రీరాములు, వెంకటరమణ, వెంకటయ్య, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేట పాలసొసైటీ చైర్మన్‌గా తోట సత్తయ్య ఏకగ్రీవం

**రాజాపేట ప్రభాతవార్త:**

మండలంలోని బేగంపేటలో నెంబర్ వన్ పాల సెంటర్‌లో శుక్రవారం ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా భోగ హరినాధ్ సమక్షంలో ఎన్నికలు జరగగా చైర్మన్, డైరెక్టర్ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగాయి. పాల సెంటర్ చైర్మన్‌గా రెండవసారి తోట సత్తయ్య ఎన్నిక అయ్యారు. ఏకగ్రీవంగా నూతన డైరెక్టర్‌గా చింతిగారి అంజయ్య, ఎడ్ల బుచ్చిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని పలువురు అభినందించారు.



## సాయం అందజేసిన జైశ్రీరామ్ ఫౌండేషన్

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట గ్రామంలో శుక్రవారం మరణించిన పులంగారి లక్ష్మీ నర్సమ్మ కుటుంబానికి జై శ్రీరామ్ ఫౌండేషన్ తరపున రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఊట్కూరి అశోక్, కాసోజు సంపత్, సంగం మధు, బెదిదే కృష్ణ, కోయ మధు, పులంగారి శ్రీకాంత్, సదబోయిన శంకర్, ఐరెని పరుశురాం, పులంగారి సిద్దయ్య, శేషాద్రి, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. జైశ్రీరామ్ ఫౌండేషన్ సభ/్యలకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## పుల్లూరు అనంతలక్ష్మి నాగభూషణం ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజన వసతి

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేటకు చెందిన పుల్లంగారి లక్ష్మీనరసమ్మ మృతి చెందగా శుక్రవారం కుటుంబ సభ్యులకు పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ పుల్లూరు నాగభూషణంల జ్ఞాపకార్థం వారి చిన్న కుమారుడు పుల్లూరు ఉపేందర్ గుప్తా భోజన ఏర్పాట్లు చేశారు. కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా పుల్లంగారి లక్ష్మీనరసమ్మ కుటుంబ సభ్యులు, గ్రామపెద్దలు పలువురు, ఉపేందర్ గుప్తాకు కృతజ్ఞతలు చెప్పారు.



## ఆలయ ట్రస్ట్ సభ్యులు నంగునూరు రంగయ్యకు మాతృవియోగం

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మాతృమూర్తి నంగునూరు పుష్పవతి శుక్రవారం మృతి చెందారు. హైదరాబాదులో ఆమె అంత్యక్రియలు సాంప్రదాయంగా జరిగాయి. ఈ సందర్భంగా నంగునూరు రంగయ్యను పలువురు పరామర్శించారు.



## అన్ని ప్రాంతాలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి బాషిపంగు సునీల్

**సూర్యాపేట, జూన్ 30, ప్రభాతవార్త:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ (ఆలీవీ)జిల్లా ప్రధాన కార్యదర్శి భాషిపంగు సునీల్ మాట్లాడుతూ రేపు జరగబోయే గ్రూప్ 4 పరీక్షలకు జిల్లా పరిధిలోని అన్ని ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఆయన కల్పించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అంతేకాకుండా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అన్ని మండలాలు అన్ని ప్రాంతాలలో పరీక్ష సెంటర్లో ఉండడం వలన నిరుద్యోగులకు బసౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు మరియురాష్ట్రవ్యాప్తంగా అతి ఎక్కువ మంది 9.30 లక్షల వేల మంది పరీక్ష రాస్తున్నారు ఈ పరీక్షకు తెలంగాణ ఆర్టీసీ విద్యార్థులందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ(ఆలీవీ) ఆర్టీసీ సంస్థని కోరుతుంది నిరుద్యోగులందరూ సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకొని పరీక్షను విజయవంతంగా రాయాలని కోరుకున్నారు.



# నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ : జిల్లా ఎస్పి కె.అపూర్వరావ్



ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ : ఈనెల 1వ తేది నుంచి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నెల రోజుల వరకు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నల్లగొండ జిల్లా ఎస్పి కె.అపూర్వరావు తెలిపారు. నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటి, కార్మిక శాఖ, విద్యాశాఖ, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ శాఖల అధికారులతో శుక్రవారం నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నిరాదారణకు గురైన, తప్పిపోయిన, వెట్టి చాకిరికి గురవుతున్న బాలబాలికలను గుర్తించి వారిని సంరక్షించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. జిల్లాలో మూడు సబ్ డివిజన్‌లలో పోలీస్, లేబర్, చైల్డ్ కేర్, రెవిన్యూ, హెల్త్, ఐసిడిఎస్, శిశు సంక్షేమం అధికారులతో సమన్వయంగా కలిసి ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేశామన్నారు ఈ ప్రత్యేక బృందాలు తప్పిపోయిన బాలబాలికలను గుర్తించుట, పరిశ్రమలు, బ్రిక్స్ తయారీ, హోటల్స్, లాడ్జ్, మినరల్ వాటర్ ప్లాంట్స్ సప్లై, దుకాణాలు, దాబాలు తదితర ప్రదేశాలలో వెట్టి చాకిరికి గురైన పిల్లలు గుర్తించి సంబంధిత యాజమాన్యాలపై కేసులు నమోదు చేయించడం జరుగుతుందన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యతని, బాలల స్వేచ్ఛకు, వికాసానికి భంగం కలిగించిన, వెట్టి చాకిరి చేయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిరాదారణకు గురైన, తప్పిపోయిన, వెట్టి చాకిరికి గురవుతున్న పిల్లలకు సంబంధించిన సమాచారం ఫోన్ నెంబర్ 1098, డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో డిడబ్ల్యూఓ కృష్ణవేణి, డిసిపివో గణేష్, సిడబ్ల్యూసి చైర్మన్ కృష్ణ, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 9వ విడత హరితహారం లక్ష్యం సాధించేలా అధికార యంత్రాంగం కృషి చేయాలి: జిల్లా కలెక్టర్



ప్రభాతవార్త ప్రతినిధి, నల్గొండ: నల్గొండ జిల్లాలో వందశాతం 9వ విడత హరితహారం లక్ష్యం సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను కోరారు. శుక్రవారం రోజున కలెక్టరేట్ నుండి ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఎపిఓలతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు హరితహారం కార్యక్రమంలో అధికార యంత్రాంగం పూర్తిగా భాగస్వామ్యం కావాలని ఆయన తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలు అదేవిధంగా మున్సిపాలిటీలు, అటవీశాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని ఆయన తెలిపారు. 9వ విడత హరితహారంలో భాగంగా 65లక్షల మొక్కలు లక్ష్యంగా వివిధ ప్రభుత్వ శాఖలకు లక్ష్యంగా కేటాయింపు చేశారన్నారు. అందులో ముఖ్యంగా అటవీశాఖ, ఉద్యానశాఖ, వ్యవసాయ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, ఎక్సైజ్, విద్యాశాఖ, మున్సిపాలిటీ వివిధ శాఖల వారిగా పూర్తి వివరాలు, అదేవిధంగా మండలాల వారిగా లక్ష్యాలను ఎప్పటికప్పుడు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌కు నివేదికలు పంపించాలని ఆయన ఆదేశించారు. గ్రామ పంచాయితీల వారిగా మండల స్థాయి అధికారులు లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అందులో భాగంగా అటవీశాఖ వ్యవసాయశాఖ విద్యాశాఖ అధికారులు భాగస్వామ్యం చేయాలన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసి నాటేందుకు ఔత్సాహికలను ప్రోత్సహించాలన్నారు. హరితహారం కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం చేయాలన్నారు. కార్యక్రమ వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా, డిఎఫ్ఓ రాంబాబు, జిల్లా పరిషత్ సిఈఓ ప్రేమకరణ్‌రెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, డిఆర్‌డిఓ కాళిందిని, తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

**-మత సామరస్యానికి కాపాడడానికి అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి**

**-రాచకొండ కమీషనర్ డిఎస్ చౌహాన్ ఐపిఎస్**



భువనగిరి ప్రభాతవార్త: తెలంగాణ బోనాల పండుగ నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని రాచకొండ సీపీ డిఎస్ చౌహాన్ ఐపిఎస్ అధికారులని ఆదేశించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో త్వరలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగ నిర్వహణకు సంబంధించి శుక్రవారం రాచకొండ కమిషనర్ డిఎస్ చౌహాన్ ఐపిఎస్, నేరెడ్మెట్‌లోని కమిషనరేట్ ఆఫీసులో రాచకొండ పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ అధికారులను ఆదేశించారు. అలాగే క్రైం రివ్యు సమావేశం కూడా నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ.. బోనాల పండుగ సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ప్రజల సహకారంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధుల నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సున్నితమైన ప్రాంతాలలో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, సమర్థవంతమైన సిబ్బందిని బందోబస్తులో ఉంచాలని సూచించారు. అన్ని ప్రముఖ దేవాలయ ప్రాంగణాల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక వేడుకల వంటి కార్యక్రమాల బందోబస్తు సమయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో బోనాల వేడుకల సమయంలో ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలు శాంతియుతంగా, సంతోషంగా బోనాల పండుగ జరుపుకోవాలని, తమ చర్యలు ద్వారా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులతో సహకరించాలని తెలిపారు. బందోబస్తు ఏర్పాట్లు చేసే సందర్భంలో తగిన సమర్థవంతమైన అధికారులకు విధులు అప్పగించాలని సూచించారు. ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, ఆయా ప్రాంతాల్లో సీసీ టీవీల పనితీరును పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. మహిళల పట్ల ఎవరూ అసభ్యకరంగా ప్రవర్తించకుండా, వారు ఎటువంటి వేధింపులకు గురికాకుండా షి టీమ్స్ బృందాలు ఎల్లవేళలా విధుల్లో ఉండాలని సూచించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో మత సామరస్యం కాపాడడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నిర్వహించిన క్రైం రివ్యు సమావేశంలో అన్ని జోన్లలో నేర శాతం తగ్గింపు కోసం చర్యలు చేపట్టాలని, పాత నేరస్తుల మీద నిఘా వేసి ఉంచాలని, వారు ఎటువంటి నేరాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్రమం తప్పకుండా వాహనాల నంబర్ ప్లేట్ల చెకింగ్, పత్రాల చెకింగ్ నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో రాచకొండ జాయింట్ సీపీ సత్యనారాయణ ఐపీఎస్, డిసిపి అభిషేక్ మొహంతి ఐపిఎస్, డిసిపి జానకి ఐపిఎస్, డిసిపి రాజేష్ చంద్ర ఐపిఎస్, డిసిపి గిరిధర్ ఐపిఎస్, డిసిపి అనురాధ ఐపిఎస్, డిసిపి బాలస్వామి ఐపిఎస్, డిసిపి సాయిశ్రీ, డిసిపి శ్రీబాల, డిసిపి శ్రీనివాస్, డిసిపి షమీర్, అదనపు డిసిపి శ్రీనివాస్, అదనపు డిసిపి లక్ష్మి, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.



# క్రీడలతో మానసిక ఉల్లాసం : మంత్రి జగదీష్‌రెడ్డి



ఆత్మకూర్ఎస్, జూన్ 30, ప్రభాతవార్త: క్రీడలతో మానసిక ఉల్లాసం పెరిగి ఆరోగ్య సంరక్షణ నిస్తుందని రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిజేఆర్ కప్ క్రీడల్లో భాగంగా మండల కేంద్రంలో జరిగిన క్రీడా కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామంలో అప్పుడప్పుడు క్రీడలు నిర్వహించాలని ఈ క్రీడల వలన ప్రజల్లో ఐకమత్యంను కలిగిస్తున్నదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కబడ్డీ, వాలీబాల్ క్రీడాకారులతో కాసేపు గడిపారు. పాతర్లపాడు ఏపూర్, నెమ్మికల్ గ్రామాల్లో మంత్రి కుమారుడు గుంటకండ్ల వేమన్‌రెడ్డితో కలిసి క్రీడలు నిర్వహించారు. క్రీడాకారులకు ఉత్సాహాన్ని కల్పించారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు ఎంపీటీసీలు అధికార పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వర్ణలత కొనతం సత్యనారాయణరెడ్డి, వీరారెడ్డి, వై. వెంకటేశ్వర్లు, ఉప్పుల ఆనంద్, అనిల్‌రెడ్డి, మధుసుదన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టేందుకు అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలి



## జిల్లా ఇంచార్జి కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్

సూర్యాపేట, జూన్ 30, ప్రభాతవార్త : మాదకద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టేందుకు అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్ నందు జరిగిన జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఇంచార్జి కలెక్టర్ కోరారు. హై స్కూల్, ఇంటర్ చదువుతున్న విద్యార్థుల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పేరెంట్స్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి మాదక ద్రవ్యాల వల్ల జరిగిన నష్టాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రామారావు నాయక్, డిడబ్ల్యూ ఓజ్యోతి పద్మ, డిఎస్‌పీ నాగభూషణం, డీఈఓ అశోక్, డిఐఈ ప్రకాష్‌రావు, డ్రగ్ ఇన్స్పెక్టర్ సురేందర్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.